TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ

ఎడిటర్ : పోలగోని రాజేష్ తెలుగు దినపత్రిక

Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam సంపుటి : 2 సంచిక : 87 పేజీలు : 8 ఆదివారం 1 సెప్టెంబర్ 2024 వెల : 4/-

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ రాష్టంలో తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను..

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక నెట్వర్క్ ఇంచార్జ్

పి.వెంకటేష్

9949360937,9100900931

# టూరిజంపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్



- నాగార్జునసాగర్‌ను అన్ని హంగులతో పర్యాటకులను ఆకట్టుకునేలా ప్రభుత్వం కసరత్తు
- బుద్ధవనంలో అంతర్జాతీయ బుద్ధ మ్యూజియం నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం
- హుస్సేన్ సాగర్ చుట్టూరా స్కై వాక్ వే.. వరల్డ్ క్లాస్ టూరిజం హబ్‌ని నిర్మించడానికి ప్రభుత్వం ప్లాన్
- బౌద్ధ పర్యాటక స్థలాలను అభివృద్ధి చేయాలని నిర్ణయం
- నాగార్జున సాగర్ బుద్ధవనంలో అంతర్జాతీయ మ్యూజియం ఏర్పాటు చేయాలని నిర్ణయం

నల్గొండ/హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం టూరిజంపై ప్రత్యేక దృష్టి సారించింది. నాగార్జునసాగర్‌ను అన్ని హంగులతో పర్యాటకులను ఆకట్టుకునేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. బుద్ధవనంలో అంతర్జాతీయ బుద్ధ మ్యూజియం నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే హైదరాబాద్ – నాగార్జునసాగర్ ఫోర్ లైన్ రహదారికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హుస్సేన్ సాగర్ చుట్టూరా స్కై వాక్ వే.. వరల్డ్ క్లాస్ టూరిజం హబ్‌ని నిర్మించడానికి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. రాష్ట్రంలో ఉన్న బౌద్ధ పర్యాటక స్థలాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రణాళికలు - మిగతా3లో



## కొత్త రెవెన్యూ చట్టం రూపకల్పనపై దృష్టి

- అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం
- ప్రజల నుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనలన్నింటినీ ఒకే దగ్గర పొదుపరిచి పరిశీలించాలి
- రెవెన్యూ చట్టం లోపభూయిష్టంగా ఉండడంతో రైతులు, భూ యజమానులు కష్టాలుపడ్డారు

హైదరాబాద్

కొత్త రెవెన్యూ చట్టం ముసాయిదాపై అభిప్రాయ సేకరణ పూర్తయిన నేపథ్యంలో.. చట్టం రూపకల్పనపై దృష్టి సారించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనలన్నింటినీ ఒకే దగ్గర పొదుపరిచి పరిశీలించాలన్నారు. ఇందులో రైతాంగానికి ఏది అవసరమో ఆ అంశాలను కొత్త చట్టంలో - మిగతా3లో



## ఏ విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

- భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్లతో సీఎస్ టెలీకాన్ఫరెన్స్
- కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ అయ్యే అవకాశం ఉంది
- ప్రతీ జిల్లా కలెక్టర్ కార్యాలయంతోపాటు జీహెచ్ఎంసీ,
- సచివాలయంలోనూ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలి
- ఆయా జిల్లాల్లో పాఠశాలలకు సెలవులపై కలెక్టర్లదే నిర్ణయం
- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచన
- వరదలు వస్తే సమర్థవంతంగా ఎదుర్కొనేలా ఉండాలన్న సీఎస్

హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాగల రెండు రోజులు పాటు అంత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ ఈ మేరకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. ఈ క్రమంలో ప్రాణ, ఆస్తి నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎస్ శాంతికుమారి కలెక్టర్లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లతో ఆమె టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ జితేందర్, మున్సిపల్ - మిగతా3లో

# ప్రజల్లోకి కేసీఆర్, కవిత


బీఆర్ఎస్ పార్టీ కొంత కాలంగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ఆ తర్వాత కవిత అరెస్టు.. పార్లమెంట్ ఎన్నికల్లో పదహారు శాతం ఓటు బ్యాంక్‌కు పరిమితం కావడం.. సగం చోట్ల డిపాజిట్లు కోల్పోవడం ఆ పార్టీకి ఊహించని దెబ్బ. కోలుకోవాలంటే..ముందుగా ఆ పార్టీ అగ్రనాయకత్వం స్థైర్యాన్ని కూడదీసుకోవాలి. ఓ వైపు కుమార్తె కవిత జైల్లో ఉంటే.. కేసీఆర్ బయటకు రాలేకపోయారు. కవిత జైలు నుంచి వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రజల్లోకి వెళ్తారని ఆ పార్టీ వర్గాలు చెబుతూ వస్తున్నాయి. ఇప్పుడు కవిత రిలీజయ్యారు. ఇక కేసీఆర్ ప్రజల్లోకి రావడమే మిగిలిందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఆయన ఏ పార్టీని టార్గెట్ చేస్తారన్నది కీలకంగా మారింది. 2





## మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో సత్వర న్యాయం

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- ఢిల్లీలో రెండు రోజుల న్యాయ సదస్సు ప్రారంభమైంది.
- న్యాయవ్యవస్థను రాజ్యాంగ పరిరక్షకులుగా పరిగణిస్తున్నారు
- సుప్రీంకోర్టు, న్యాయవ్యవస్థలు బాధ్యతగా వ్యవహరిస్తున్నాయి
- దేశంలో మహిళల భద్రత కోసం అనేక కఠినమైన చట్టాలు ఉన్నాయి



# హైడ్రా యాక్షన్ షురూ..

- ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసులు
- తాజాగా చెరువుల్లో నిర్మాణాలు జరిపిన వారి నుంచి అనుమతులు ఇచ్చిన వారిపై హైడ్రా బుల్డోజర్ దృష్టి
- అక్రమ నిర్మాణాల కూల్చివేతలే లక్ష్యంగా హైడ్రా
- మియాపూర్ అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారులు కొరడా

హైదరాబాద్

అక్రమ నిర్మాణాల కూల్చివేతలే లక్ష్యంగా హైడ్రా దూసుకుపోతోంది. ఇప్పుడు తాజాగా చెరువుల్లో నిర్మాణాలు జరిపిన వారి నుంచి అనుమతులు ఇచ్చిన వారిపై హైడ్రా బుల్డోజర్ దృష్టి సారించింది. అసలు చెరువుల్లో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులు ఎవరనేది ఆరా తీసిన హైడ్రా మొత్తం ఆరుగురు అధికారులపై కేసులు నమోదు అయ్యాయి. హైదరాబాదులో చెరువులు కట్టడాలకు అనుమతులు ఇచ్చిన ఆరుగురు అధికారులపై - మిగతా3లో

## రష్యాలో ఆచూకీ లేకుండాపోయిన హెలికాప్టర్...




- ఆ 22 మంది ప్రాణాలతో ఉన్నట్టేనా?
- వచ్చాజెట్స్ అగ్నిపర్వతం సమీపం నుంచి బయల్దేరిన హెలికాప్టర్
- గమ్యస్థానం చేరకముందే మిస్సింగ్

# మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో సత్వర న్యాయం జరగాలి

ఢిల్లీ: మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో సత్వర న్యాయం జరగాల్సిన అవసరాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం నొక్కి చెప్పారు. సత్వర న్యాయం అనేది మహిళల భరోసాకు భద్రత ఇస్తుందని అన్నారు. ఢిల్లీలో రెండు రోజుల న్యాయ సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థను రాజ్యాంగ పరిరక్షకులుగా పరిగణిస్తున్నారని, సుప్రీంకోర్టు, న్యాయవ్యవస్థలు బాధ్యతగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. మహిళలపై అఘాయిత్యాలు, పిల్లల భద్రతపై సమాజంలో తీవ్రమైన ఆందోళన నెలకొందన్నారు. దేశంలో మహిళల భద్రత కోసం అనేక కఠినమైన చట్టాలు ఉన్నాయన్నారు. 2019 లో ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసిందని మోదీ అన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల విషయంలో జిల్లా మానిటరింగ్ కమిటీల పాత్ర చాలా కీలకమని మోదీ పేర్కొన్నారు. జిల్లా మానిటరింగ్ కమిటీల్లో డిస్ట్రిక్ట్ జడ్జ్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు ఉంటారన్నారు. న్యాయ వ్యవస్థలోని వివిధ అంశాల మధ్య



సమన్వయం చేయడంలో జిల్లా కమిటీల పాత్ర చెప్పుకోదగినదని అన్నారు. జిల్లా కమిటీలు చురుకుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా అత్యాచార ఘటనల్లో వీలైనంత త్వరగా న్యాయం జరగాలన్నారు. సుప్రీంకోర్టు 75 ఏళ్ల ప్రయాణంతో పాటు భారత ప్రజాస్వామ్యం, న్యాయ వ్యవస్థ పై ప్రతి ఒక్కరికీ నమ్మకం ఉందన్నారు. సుప్రీంకోర్టుపై కానీ న్యాయవ్యవస్థపై కానీ ఎవరూ ఎప్పుడూ అవిశ్వాసంగా మాట్లాడలేదన్నారు. మన దేశంలో న్యాయ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి రక్షణగా నిలుస్తుందని మోదీ అన్నారు. ఎమర్జెన్సీ విధించడాన్ని 'చీకటి' కాలంగా అభివర్ణించిన ప్రధాని, ప్రాథమిక హక్కులను కాపాడటంలో న్యాయవ్యవస్థ కీలక పాత్ర పోషించిందని మోదీ అన్నారు. జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలపై, జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా న్యాయవ్యవస్థ జాతీయ సమగ్రతను కాపాడిందని కొనియాడారు. గత పదేళ్లలో కోర్టుల మోడరనైజేషన్ కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఈ రెండు రోజుల న్యాయ సదస్సులో చాలా కీలకమైనటువంటి చర్చ జరగనుందని మోదీ అన్నారు. 140 కోట్ల దేశ ప్రజల సంకల్పం ఒకటేనని.. అదే వికసిత్ భారత్ అని అన్నారు. భారత న్యాయ వ్యవస్థకు జిల్లా కోర్టులు చాలా కీలకమని పేర్కొన్నారు. జిల్లా కోర్టుల్లో నాలుగున్నర కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని మోదీ తెలిపారు.

# భారత్‌లో 6జీ...

ముంబై : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రధాని మోదీ ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా.. 6జీ సాంకేతికత గురించి తన ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అభివృద్ధి చెందుతోందని.. అంతర్జాతీయంగా ఎక్కడా లేని విధంగా తక్కువ ధరకే మొబైల్ డేటా ప్లాన్లను అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో 5జీ సాంకేతికత అందుబాటులో ఉందని.. త్వరలోనే 6జీ సాంకేతికతను ప్రజలకు పరిచయం చేసేందుకు భారత్ వడివడిగా అడుగులు వేస్తోందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా 6జీ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు కూడా తెలిపారు. దీంతో 6జీ సాంకేతికత దిశగా అడుగులు పడుతున్నాయి.ప్రపంచంలో అగ్రగామిగా ఎదగడానికి భారతదేశం 6ఉ సాంకేతికతని ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. టెలికాం సర్వీస్ ప్రొవైడర్స్ (టీఎస్పీ)పై ఇటీవల ఏర్పాటు చేసిన స్టేక్‌హోల్డర్ అడ్వైజరీ కమిటీ (ఎస్ఏసీ)తో కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని రెండో సమావేశాన్ని నిర్వహించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (ఆనీ) టెలికాం కంపెనీలైన జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్-ఐడియా, బీఎస్ఎన్ఎల్ ప్రతినిధులతో చర్చలు జరిపింది.గత వారంలో టెలికాం ఆపరేటర్లతో జరిగిన రెండో సలహా కమిటీ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. అక్కడ 6ఉ టెక్నాలజీ అభివృద్ధిలో ముందడుగు వేయాలని కోరారు. మోడీ ప్రకటన తర్వాత జ్యోతిరాదిత్య 6ఉ టెక్నాలజీని ప్రారంభించేందుకు తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. తద్వారా భారతదేశంలో 6ఉ టెక్నాలజీని మొదట ప్రారంభించవచ్చు. ఇంటర్నెట్‌లోని సమాచారం టెలికాం ఆపరేటర్లు సమావేశంలో రైట్ ఆఫ్ వే అనుమతులను సరళీకృతం చేయాలని డిమాండ్ చేశారు.అలాగే.. భారతదేశంలో 6ఉ సేవలను ప్రారంభించడం కోసం ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారు. తద్వారా 6ఉ హై స్పీడ్ ఇంటర్నెట్ సర్వీస్‌ను అందుబాటులోకి తీసుకురావచ్చు. భారతదేశం అత్యంత వేగంగా 5ఉ టెక్నాలజీని విడుదల చేస్తున్న దేశం. భారతదేశం 5ఉ, 6ఉ నెట్‌వర్క్‌లను ఫూల్‌ప్రూఫ్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అలాగే




స్వదేశీ సాంకేతికతను ఇందులో ఉపయోగించాలి. అందుకే 6జీ సెమీకండక్టర్లను దేశీయంగానే తయారు చేయాలని భారత్ భావిస్తోంది.

అసలేంటీ 6జీ నెట్‌వర్క్..?

5జీ నెట్‌వర్క్‌కు అడ్వాన్స్‌డ్ వెర్షనే ఈ 6జీ నెట్‌వర్క్. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 5జీ సేవలు అందుబాటులో ఉన్నాయి. త్వరలో దేశవ్యాప్తంగా మారుమూల ప్రాంతాలకు సైతం 5జీ సేవలు విస్తరించనున్నట్లు టెలికాం నెట్‌వర్క్ సంస్థలు చెబుతున్నాయి. ఇక 6జీ నెట్‌వర్క్ 5జీ కంటే వెయ్యి రెట్ల వేగంతో పనిచేస్తుంది. టెలికాం విభాగం (ఆనీ) విడుదల చేసిన 6జీ డాక్యుమెంట్ ప్రకారం.. 5జీ నెట్‌వర్క్ సెకనుకు 10 గిగాబైట్స్ వేగంతో పనిచేస్తే.. 6జీ సెకనుకు ఒక టెరాబైట్ వేగంతో పనిచేస్తుంది. ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌ల పరంగా 5జీ ఆపరేటర్లు 24 గిగాహెడ్జ్ నుంచి 66 గిగాహెడ్జ్ స్పెక్ట్రమ్ వేవ్‌లను ఉపయోగిస్తుంటారు. దీనివల్ల డేటా బదిలీ వేగంగా జరుగుతుంది. 6జీ టెక్నాలజీలో మాత్రం స్పెక్ట్రమ్ వేవ్‌లు 30 గిగా హెడ్జ్‌ల నుంచి 300 గిగాహెడ్జ్‌లను దాటి టెరాహెడ్జ్‌ల వరకు ఉపయోగించవచ్చు.ప్రస్తుతం సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు, స్మార్ట్ సిటీలు, రిమోట్ హెల్త్‌కేర్ వంటి సేవల్లో 5జీ నెట్‌వర్క్ కీలకం కానుంది. 6జీ ద్వారా ఈ సేవలు మరింత ఆధునిక సాంకేతికతతో వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయని టెక్నాలజీ నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణకు 6జీ నెట్‌వర్క్ ద్వారా హెచ్‌డీ క్వాలిటీ కలిగిన 100 సినిమాలను ఒక నిమిషంలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అంతేకాకుండా కారులో లేదా విమానంలో ప్రయాణిస్తూ.. ఫోన్ ద్వారా వేర్వేరు సాంకేతికతలను ఉపయోగించుకునే వెసులుబాటు ఉంటుంది.దీని వల్ల ఎంత దూరంలో ఉన్న డివైజ్‌లనైనా ఫోన్‌తో కంట్రోల్ చేయడంతోపాటు.. ఒకేసారి అధిక సంఖ్యలో వేర్వేరు గ్యాడ్జెట్‌లతో అనుసంధానం కావచ్చు. 6జీ నెట్‌వర్క్ వాస్తవిక ప్రపంచానికి, డిజిటల్ వరల్డ్‌కు మధ్య ఉన్న దూరాన్ని చెరిపేస్తుందని టెక్ నిపుణులు భావిస్తున్నారు. మరోవైపు 6జీ సేవలను ప్రపంచ దేశాలతోపాటు మన దేశంలోనూ ఏక కాలంలో ప్రారంభించేలా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది.

# డ్యాం నిండు కుండ... మండుతున్న రైతులు

నల్గొండ : నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి నెల రోజులుగా వందలాది టీఎంసీల నీరు దిగువ కృష్ణాలోకి వెళుతోంది. ఈ నెల 2వ తేదీన రాష్ట్ర మంత్రులు ఎడమ కాల్వకు సాగునీటిని విడుదల చేశారు. ఇంకా మేజర్లు, డిస్ట్రిబ్యూటరీలకు నీటి విడుదల షెడ్యూలును ప్రకటించలేదు.దీంతో ప్రధాన కాల్వల్లో మినహా ఆయకట్టు చివరి భూములకు నీరు అందడం లేదు. ప్రధానంగా నాగార్జున సాగర్ వెనుక జలాలపై ఆధారపడి నిర్మించి ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు (ఎ.ఎం.ఆర్.పి) కింద ఆయకట్టుకూ నీరందడం లేదు. సాగర్ నిండుగా ఉన్నప్పుడు ఏఎమ్మార్పీ లోని నాలుగు మోటార్లతో నీటిని ఎత్తిపోసి అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు (ఎ.కె.బి.ఆర్)లో నింపాలి.ఏఎమ్మార్పీలోని 4 మోటార్లు నడిస్తే 6వందల క్యూసెక్కుల చొప్పున ఏకేబీఆర్ లోకి 2400 క్యూసెక్కులు వస్తాయి. కానీ, నాలుగింటిలో ఒక మోటార్ మరమ్మతుకు గురికావడంతో 18వందల క్యూసెక్కుల నీరు మాత్రమే లిఫ్ట్ చేస్తున్నారు.ఏకేబీఆర్ నుంచి 600 క్యూసెక్కులు హైదరాబాద్ తాగునీటి అవసరాలకు, ప్రధాన కాల్వ ద్వారా మరో 1000 క్యూసెక్కుల నీటిని జిల్లా కేంద్ర సమీపంలోని ఉదయ సముద్రం జలశాయన్ని నింపుతున్నారు. ప్రధాన కాల్వల్లో నీరు పారుతున్నా అది డిస్ట్రిబ్యూటరీలకు ఎక్కడం లేదు. దాంతో పాటే వీటి కింద ఉన్న చెరువులకూ నీరు చేరడం లేదు.రెండు సంవత్సరాలుగా జిల్లాను వెంటాడిన వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలమట్టం దారుణంగా పడిపోయింది. అధికారిక సమాచారం మేరకే 250 మీటర్ల లోతులోకి భూగర్భ జలం పడిపోయింది. బోర్లు వేసిన రైతులూ నష్ట పోయారు.జిల్లా వ్యాప్తంగా దాదాపు అన్ని ప్రధాన చెరువులు, చిన్న చెరువుల, కుంటలు తదితర



నీటివనరులన్నీ పూర్తిగా ఎండిపోయాయి. ఈ సీజన్ లోనూ సైన వర్షాలు లేని కారణంగా ఒక్క చెరువు కూడా నిండలేదు. ఇపుడు నాగార్జున సాగర్ నిండుకుండను తలపిస్తోంది.జలాశం నిండా నీరుండడం, ఎగువ నుంచి వరద ఎక్కువగా వస్తుండడంతో ప్రాజెక్టుకు ఉన్న మొత్తం 26 గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదిలేస్తున్నారు. ఇదంతా సముద్రం పాలవుతోంది. ఏఎమ్మార్పీ కాల్వపై ఆధారపడి 2.20లక్షల ఆయకట్టు, సాగర్ లోలెవ్ కెనాల్ (ఎల్.ఎల్.సి) పై ఆధారపడి మరో 80 వేల ఎకరాలు మొత్తంగా... నాగార్జున సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టుతో నిమిత్తం లేకుండా సాగర్ వెనుక జలాలతో ఏఎమ్మార్పీ, ఎల్.ఎల్.సిపై ఆధారపడిన ఆయకట్టు 3 లక్షల ఎకరాలు.ప్రస్తుతం దీనికి సాగునీరు అందడం లేదు. ఈ కాల్వల కింద 200 చెరువులు సాగునీటి కోసం నోళ్లు తెరుచుకుని చూస్తున్నాయి. 36 డిస్ట్రిబ్యూటరీల ద్వారా ఆయకట్టుకు నీరు అందాలి. అదే మాదిరిగా తాగునీరు అందాల్సిన 250 గ్రామాలు కూడా ఉన్నాయి. ఏఎమ్మార్పీ కాల్వల్లో సామర్థ్యం మేరకు నీరు పారకపోవడం, కాల్వలకు గండ్లు పడడం, చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగిపోయి మరమ్మతులకు నోచుకోక పోవడం వల్ల నీరు వరవడితో పారడం లేదు.అరకొర నీరు వల్ల డిస్ట్రిబ్యూటరీలకు ఎక్కడం లేదు. దీంతో ఆయకట్టు చివరి భూములు ఉన్న రైతులు ఆందోళనలకు దిగుతున్నారు. ఇప్పటికి రెండు పర్యాయాలు, నార్కెట్ పల్లి - అద్దంకి ప్రధాన రహదారిపై రైతులు ధర్నాలకు దిగుతున్నారు. వరద కాల్వలకు నెల రోజుల కిందటే నీరు విడుదల చేసినా ఒక్క చెరువూ నిండిన పాపాన పోలేదు.ఫలితంగా టెయిల్ ఎండ్ లో ఉన్న మాడ్గులపల్లి, దాచారం, చెరువుపల్లి, ఇందుగుల, కుక్కడం, మర్రిగూడెం తోపుచర్ల వంటి గ్రామాల రైతులు ఆందోళనలకు దిగుతున్నారు. ఏకేబీఆర్లో 1.5 టిఎంసిల నీరుండాలి. కనీసం 1 టిఎంసి నిల్వ కూడా లేదు. అదే మాదిరిగా ఉదయసముద్రం జలాశయంలో 1.5 టిఎంసీల నీరుండాలి. కానీ, ప్రస్తుతం 0.5 టిఎంసీ మాత్రమే ఉంది.దీంతో డిస్ట్రిబ్యూటరీలకు నీటిని విడుదల చేయలేక పోతున్నారు. ఏఎమ్మార్పీ ద్వారా నేరుగా చెరువులు నింపాలన్న రైతుల డిమాండ్ అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధుల చెవికి ఎక్కడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. గురువారం నల్గొండ నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన పలువురు రైతులు చెరువుల నింపాలని డిమాండ్ చేశారు

## మణిపూర్‌లో కుకీ-జో కమ్యూనిటీ భారీ ర్యాలీ.. ప్రత్యేక పరిపాలన కోసం డిమాండ్




ఇంఫాల్: మణిపూర్‌కు చెందిన కుకీ-జో కమ్యూనిటీ సభ్యులు శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం ఎన్ బీరెన్ సింగ్ మాట్లాడినట్లుగా ఆరోపించిన వివాదస్పద వైరల్ ఆడియో క్లిప్‌లకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అలాగే తమకు ప్రత్యేక పరిపాలన కావాలని మరోసారి డిమాండ్ చేశారు. కుకీల ఆధిపత్యం ఉన్న చురచంద్‌పూర్, కాంగ్‌పోక్పి జిల్లాల్లో భారీ బహిరంగ ర్యాలీలు నిర్వహించారు. తమపై జరుగుతున్న దాడులు, మారణహోమాన్ని జాతి ప్రక్షాళనగా ఆరోపించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న జాతుల ఘర్షణకు సంబంధించి సీఎం ఎన్ బీరెన్ సింగ్ అభ్యంతరకర వ్యాఖ్యల వైరల్ ఆడియో క్లిప్‌పై నిరసన తెలిపారు. అయితే అది ఫేక్ ఆడియో క్లిప్ అని రాష్ట్ర ప్రభుత్వం ఆరోపించింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొంది. కాగా, జోమీ స్టూడెంట్స్ ఫెడరేషన్, కుకీ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్‌తో సహా స్థానిక విద్యార్థి సంఘాలు ఈ భారీ ర్యాలీలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా స్కూల్స్, మార్కెట్లను మూసివేశారు. మరోవైపు మణిపూర్ బీజేపీ అధికార ప్రతినిధి, థాడౌ తెగ నాయకుడు టీ మైఖేల్ లామ్‌జాతంగ్ హౌకిప్ ఇంటిని కొందరు వ్యక్తులు ధ్వంసం చేయడంతోపాటు నిప్పుపెట్టారు. కుకీ ఆధిపత్యం ఉన్న చురచంద్‌పూర్ జిల్లాలో శనివారం ఈ సంఘటన జరిగింది. 2023 మే నుంచి మణిపూర్‌లో మైతీ, కుకీ జాతుల మధ్య హింస ప్రారంభమైన తర్వాత ఆయన ఇంటిపై దాడి జరుగడం ఇది మూడోసారి.

## రాహుల్ గాంధీ మూడ్రోజుల ఆమెరికా పర్యటన



న్యూఢిల్లీ: లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సెప్టెంబర్ 8 నుంచి 10 వరకూ అమెరికాలో పర్యటించనున్నట్టు ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చైర్మన్ శామ్ పిట్రోడా తెలిపారు. సెప్టెంబర్ 8న ఢల్లాస్, 9-10 తేదీల్లో వాషింగ్టన్ డీసీలో రాహుల్ పర్యటిస్తారని చెప్పారు. రాహుల్ గత ఏడాది మేలో అమెరికాలో మూడు రోజుల పర్యటనను శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ప్రారంభించారు. తన పర్యటనలో అక్కడి ప్రవాస భారతీయులను కలుసుకున్నారు. పలువురు యాక్టివిస్ట్‌లు, విద్యావేత్తలు, సివిల్ సొసైటీ సభ్యులతో కాలఫోర్నియా యూనివర్శిటీలో చర్చలు జరిపారు.

**వెల్లువెత్తుతున్న విజ్ఞప్తులు**

రాహుల్ గాంధీ సెప్టెంబర్‌లో జరిపే అమెరికా పర్యటనపై శామ్ పిట్రోడా మాట్లాడుతూ.. "రాహుల్ గాంధీ విపక్ష నేత అయినప్పటి ఆయనతో ముఖాముఖీ కోరుతూ ఇండియన్ ఓవర్సీస్ చైర్మన్‌గా ఉన్న నాకు 32 దేశాలకు చెందిన భారతీయ దౌత్యవేత్తలు, విద్యావేత్తలు, వ్యాపారులు, నేతలు, అంతర్జాతీయ మీడియా, ఇతరుల నుంచి విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నాయి. స్వల్ప పర్యటన కోసం రాహుల్ ఆమెరికా వస్తున్నారు" అని తెలిపారు. 8న ఢల్లాస్, 9-10 తేదీల్లో వాస్టింగ్టన్ డీసీలు ఉంటారని, టెక్సాస్ యూనివర్శిటీ విద్యార్థులు, విద్యావేత్తలు, కమ్యూనిటీ ప్రజలతో ఇంటరాక్షన్ ఉంటుందని, పలువురు టెక్రోక్రాట్లను కలుసుకునంటారని, డల్లాస్ ప్రాంత నేతలతో డిన్నర్‌లో పాల్గొంటారని తెలిపారు. ఆ మరుసటి రోజు వాషింగ్టన్ డీసీలో కూడా నేషనల్ ప్రస్ క్లబ్ సహా పలువురితో సమావేశమవుతారని, రాహుల్ అమెరికా పర్యటన విజయవంతం చేయడానికి తామంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని చెప్పారు.

## ఇండిగో విమానంలో సాంకేతిక లోపం.. అత్యవసరంగా ల్యాండింగ్..!




ఇండిగో విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా నుంచి కర్ణాటక రాజధాని బెంగళూరుకు బయలుదేరిన విమానం.. కోల్‌కతా ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన కాసేపటికే ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దాంతో అప్రమత్తమైన పైలట్ విమానాన్ని తిరిగి కోల్‌కతా ఎయిర్‌పోర్టులో సేఫ్ ల్యాండింగ్ చేశారు. ఈ ఘటనలో ప్రయాణికులకుగానీ, సిబ్బందికిగానీ ఎలాంటి హాని జరగలేదని ఇండిగో ఎయిర్‌లైన్స్ స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారిక ప్రకటన చేసింది. అయితే ప్రయాణికులు మాత్రం విమానం టేకాఫ్ అయిన కాసేపటికే ఒక ఇంజిన్‌లో మంటలు చెలరేగాయని చెబుతున్నారు. కానీ దీనిపై ఎయిర్‌లైన్స్ నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదు.

## రష్యాలో ఆచూకీ లేకుండాపోయిన హెలికాప్టర్...

హెలికాప్టర్ లో ముగ్గురు సిబ్బంది, 19 మంది ప్రయాణికులు




రష్యాలో ఓ హెలికాప్టర్ ఆచూకీ లేకుండా పోయింది. ఆ హెలికాప్టర్ లో 22 మంది ఉండగా, వారి పరిస్థితిపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. వారిలో ముగ్గురు సిబ్బంది కాగా, మిగిలిన 19 మంది ప్రయాణికులు. ఈ హెలికాప్టర్ కామ్ చెట్కా ప్రాంతంలోని వచ్కాజెట్స్ అగ్నిపర్వతం సమీపం నుంచి టేకాఫ్ అయింది. అయితే గమ్యస్థానం చేరకముందే అదృశ్యమైంది. ఇది ఎంఐ-8టీ రకానికి చెందిన హెలికాప్టర్. దీంట్లో రెండు ఇంజిన్ లు ఉంటాయి. 60వ దశకం నుంచి ఈ రకం హెలికాప్టర్లు వినియోగంలో ఉన్నాయి. కాగా, హెలికాప్టర్ అదృశ్యమైన విషయాన్ని రష్యా ప్రభుత్వం నిర్ధారించింది. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించింది.

# టూరిజంపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

రచిస్తున్నారు.

**ఇంటర్నేషనల్ బుద్ధ మ్యూజియం..**

దేశ విదేశాల్లోని బుద్ధిస్టులను ఆకట్టుకునేలా బుద్ధవనంలో ఇంటర్నేషనల్ బుద్ధ మ్యూజియం నెలకొల్పే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కొత్త టూరిజం పాలసీలో భాగంగా తెలంగాణలో చారిత్రకంగా పేరొందిన ఫణిగిరి, నేలకొండపల్లి, నాగార్జునసాగర్ బౌద్ద క్షేత్రాలతో పాటు హుస్సేన్? సాగర్??లోని బుద్ధ విగ్రహాన్ని ఒకే టూరిజం సర్క్యూట్?గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వదేశీ దర్శన్ 2.0 స్కీమ్??లో భాగంగా బుద్ధవనం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్రానికి డీపీఆర్?ను పంపించింది. రూ.25 కోట్ల అంచనాలతో బుద్ధవనంలో బుద్ధిస్ట్ డిజిటల్ మ్యూజియం అండ్ ఎగ్జిబిషన్, డిజిటల్ ఆర్కివ్స్ ఏర్పాటు చేయాలని అందులో ప్రతిపాదించింది. వీటితో పాటు తాజాగా ఇంటర్నేషనల్? బుద్ధ మ్యూజియాన్ని ఈ ప్రణాళికలో పొందుపరిచింది.

**టూరిజం ప్యాకేజీలు..**

ఇందులో భాగంగా నాగార్జునసాగర్ బుద్ధవనాన్ని టూరిజం,



స్పిరిచ్యువల్ డెస్టినేషన్ సెంటర్?గా తీర్చిదిద్దనున్నారు. నాగార్జున సాగర్ డ్యామ్? అందాలతో పాటు పరిసరాల్లోని బుద్ధవనాన్ని అంతర్జాతీయ బౌద్ధక్షేత్రంగా అభివృద్ధి చేయాలని సంకల్పించారు. నాగార్జున సాగర్? సందర్శనకు వెళ్లే పర్యాటకులు బ్యాక్ వాటర్ వరకు బోట్?లో విహారించే ఏర్పాట్లను పునరుద్ధరించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులకును ఆకర్షించేందుకు అనువైన టూరిజం ప్యాకేజీలు రూపొందించనున్నారు. హైదరాబాద్ నుంచి నాగార్జున సాగర్ వరకు ఫోర్ లైన్ రోడ్ నిర్మించనున్నారు. ఈ రహదారికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**స్కై వాక్ వే..**

హైదరాబాద్? హుస్సేన్?సాగర్? బుద్ధ విగ్రహం చుట్టూ టూరిజం డెస్టినేషన్ సర్కిల్?గా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ట్యాంక్? బండ్?, తెలంగాణ అమరుల జ్యోతి, నెక్లెస్? రోడ్డు, సంజీవయ్య పార్కు వరకు వలయాకారంలో స్కై వాక్ వే డిజైన్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రాంతాన్ని భవిష్యత్తులో వరల్డ్ క్లాస్ టూరిజం హబ్?గా రూపొందించాలని ఆదేశించారు. అనుభవం ఉన్న కన్సల్టెన్సీలు, నిపుణులతో అంతర్జాతీయ స్థాయి నమూన డిజైన్లు తయారు చేయించనున్నారు.

పర్యాటకులు ఆహ్లాదంగా గడిపేలా ఫుడ్?కోర్టులు, వివిధ స్టాళ్లను ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని సిటీలో సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. గోల్కొండ చుట్టూ ఉన్న రోడ్లు అన్ని ఇరుకుగా అయ్యాయని, వాటిని విశాలంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి భావించారు. ఆక్రమణలుంటే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. నిరాశ్రయులకు మరో చోట పునరావాసం కల్పించే చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# ఏ విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, నీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్, ఫైర్ సర్వీసుల శాఖ డీజీ నాగిరెడ్డి, జీహెచ్ ఎంసీ కమీషనర్ ఆమ్రపాలి కాటా, మున్సిపల్ పరిపాలన విభాగం సంచాలకులు గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణతో పాటు సరిహద్దుల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు.

ఎలాంటి ఆకస్మిక విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ కార్యాలయంతోపాటు జీహెచ్ఎంసీ, సచివాలయంలోనూ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు. లోతట్టు, వరద ప్రజలు వెళ్లకుండా నిఘా వేయాలని చెప్పారు. ఉధృతంగా పారే వాగుల వద్ద ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించి, పర్యవేక్షించాలని చెప్పారు. వర్షాల దృష్ట్యా జిల్లాల్లో పాఠశాలలకు సెలవు దినంగా ప్రకటించుకునే నిర్ణయం జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని చెప్పారు. వరద ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాల నుంచి ప్రజలను తరలించి పునరావాస శిబిరాలను ఏర్పాటు చేసే విషయంలో ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. భారీ వర్షాలు, వరదలతోనే తీసుకునే జాగ్రత్తలపై ప్రజలను ఎప్పటికప్పుడు



ప్రసార మాధ్యమాల ద్వారా చైతన్య పరచాలన్నారు. గ్రామాలు, పట్టణాలలోని మంచినీటి వనరులైన ట్యాంకులు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు.

ఆయా జిల్లాల్లో పాఠశాలలకు సెలవులపై కలెక్టర్లదే నిర్ణయమని తెలంగాణ సీఎస్ శాంతికుమారి తెలిపారు. వర్షాలపై జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల్లో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వరదలు వస్తే సమర్థవంతంగా ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ అయ్యే అవకాశాలున్నాయని హెచ్చరించారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకు కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు లోతట్టు, వరద ప్రాంతాలకు వెళ్లకుండా చూడాలన్నారు. ఉద్ధృతంగా ప్రవహించే వాగుల వద్ద ఒక అధికారితో పర్యవేక్షించాలన్నారు. మంచి నీటి ట్యాంకులు కలుషితం కాకుండా చూడాలని సూచన చేశారు. మ్యాన్ హెూళ్లు తెరవకుండా చూడాలన్నారు.

వైద్య బృందాలను అప్రమత్తం చేశామని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు సిద్ధంగా ఉంచామని చెప్పారు. ప్రస్తుతం ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు హైదరాబాద్, విజయవాడలో ఉన్నాయని.. ఎలాంటి అవసరం ఉన్నా ముందస్తు సమాచారం ఇస్తే పంపిస్తామన్నారు. గోదావరి, కృష్ణా నదుల పరీవాహక ప్రాంతాల్లోని జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భారీ వరదలు, వర్షాలతో కొన్ని చోట్ల చెరువులకు స్థానికులు గండ్లు పెట్టే అవకాశం ఉందని, దాంతో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాంటి చర్యలకు పాల్పకుండా నీటిపారుదల శాఖ అధికారులచే పర్యవేక్షించాలని సూచించారు. పోలీస్, నీటిపారుదల శాఖ, విపత్తుల నిర్వహణశాఖ, పంచాయతీ రాజ్‌శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మాన్‌సూన్ ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తం చేయడంతో పాటు మ్యాన్‌హెూల్స్‌ను తెరవకుండా నిఘా వేయాలన్నారు.

# ప్రజల్లోకి కేసీఆర్, కవిత

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ కొంత కాలంగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ఆ తర్వాత కవిత అరెస్టు.. పార్లమెంట్ ఎన్నికల్లో పదహారు శాతం ఓటు బ్యాంక్‌కు పరిమితం కావడం.. సగం చోట్ల డిపాజిట్లు కోల్పోవడం ఆ పార్టీకి ఊహించని దెబ్బ. కోలుకోవాలంటే..ముందుగా ఆ పార్టీ అగ్రనాయకత్వం స్థైర్యాన్ని కూడదీసుకోవాలి. ఓ వైపు కుమార్తె కవిత జైల్లో ఉంటే.. కేసీఆర్ బయటకు రాలేకపోయారు. కవిత జైలు నుంచి వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రజల్లోకి వెళ్తారని ఆ పార్టీ వర్గాలు చెబుతూ వస్తున్నాయి. ఇప్పుడు కవిత రిలీజయ్యారు. ఇక కేసీఆర్ ప్రజల్లోకి రావడమే మిగిలిందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఆయన ఏ పార్టీని టార్గెట్ చేస్తారన్నది కీలకంగా మారింది. బెయిల్ పై విడుదలైన తర్వాత కవిత ఢిల్లీలోనే తనను అక్రమంగా జైలుకు పంపారని.. వడ్డీ సహా చెల్లిస్తానని బీజేపీకి హెచ్చరికలు పంపారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితపై కేసులు పడటం.. అరెస్టు చేయడం వెనుక కాంగ్రెస్ కు ఎలాంటి పాత్ర లేదు కాబట్టి.. అంతా బీజేపీనే చేస్తోందని.. గతంలో ఆరోపించి ఉన్నారు కాబట్టి కవిత చేసిన సవాల్ బీజేపీకే అని అర్థం చేసుకోవచ్చు. అయితే ఆమె కానీ.. ఇతర బీఆర్ఎస్ పెద్దలు కానీ బీజేపీ పేరు మాత్రం పలకలేదు. కవిత చేసిన సవాల్ కూడా వివాదాస్పదమయింది. ఈ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ కూడా బీజేపీనే నిందిస్తోంది. కానీ బీఆర్ఎస్ పార్టీ నేతలు మాత్రం పెద్దగా బీజేపీపై విమర్శలు చేయడం లేదు. తన బిడ్డను బీజేపీ జైల్లో పెట్టిందని కేసీఆర్‌కు పీకల దాకా కోపం ఉందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే రాజకీయాలకు అనుగుణంగా వ్యూహాలు ఖరారు చేసుకుంటారని అందుకే బీజేపీపై ఇరప్పుడు ఎలాంటి కామెంట్లు చేయడం లేదని అంటున్నారు. అయితే కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాత్రమే విమర్శిస్తే .. ప్రజల్లో అనేక చర్చలు జరుగుతాయి. బిడ్డను జైల్లో పెట్టిన పార్టీని కాకుండా కాంగ్రెస్ ను మాత్రమే



విమర్శిస్తే ఎలా అన్న ప్రశ్న వస్తుంది. ప్రస్తుతానికి రేవంత్ రెడ్డి పాలనపై ప్రజల్లో అసంతృప్తి లేదన్న వాదన ఉంది. ఇంకా ఏడాది కూడా అవ్వని ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రజల్లోకి వెళ్తే ఏం ప్రయోజనం ఉంటుందన్న వాదన కూడా ఉంది. కారణం ఏదైనా పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ సరళి చూస్తే. బీఆర్ఎస్ ఓటు బ్యాంకును మెల్లగా బీజేపీ కైవసం చేసుకుంటోంది. తమ పార్టీ ఓట్లను బీఆర్ఎస్సే బీజేపీకి మళ్లించిందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అదే నిజమైనా.. బీఆర్ఎస్ కు ముప్పే. ఇలాంటి సమయంలో కేసీఆర్ బీజేపీపై యుద్ధం ప్రకటిస్తనే.. తమ పార్టీ క్యాడర్ లో ఉన్న సందేహాలను పటా పంచలు చేసినట్లవుతుంది. గతంలో బీజేపీపై పలుమార్లు యుద్ధం ప్రకటించారు. ఇప్పుడు అలాంటి యుద్ధం ప్రకటించాల్సి ఉంది. లేకపోతే ఇప్పటి వరకూ జరిగిన విలీనాలు, పొత్తుల అంశంపై చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉంటాయి. అదే సమయంలో బీఆర్ఎస్ ప్లేస్ ను క్రమంగా బీజేపీ ఆక్రమించుకంటూనే ఉంటుంది. ఒక వేళ కేసీఆర్ రంగంలోకి దిగి.. కాంగ్రెస్ ను మాత్రమే టార్గెట్ చేస్తే.. అది బీజేపీకే ప్లస్ అవుతుంద్న అభిప్రాయం ఉంది. రాజకీయ చాణక్యుడిగా కేసీఆర్ వ్యూహాలు ఏ దిశగా అమలు చేస్తారోనని బీఆర్ఎస్ క్యాడర్ కూడా ఆసక్తిగా ఎదురు చూస్తోంది.

## మాట్లాడితే చివాట్లు తప్ప ఉత్తమ్ సీఎం కాలేరు..

**సూర్యాపేట :** మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంత్రి పదవిపై ఉత్తమ్ పునరాలోచనల చేయాలంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అనాల్సిన మాటలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తమపై వాడుతున్నారని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... "నీ కంటే వెనక వచ్చి సీఎం పదవి గుంజుకుంటే చేతగాని దద్దమ్మ ఉత్తమ్. ఏళ్లుగా కట్టిన ప్రాజెక్టుల నుండి నీటిని అందించడం చేతగాక అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు" అంటూ మాజీ మంత్రి విరుచుకుపడ్డారు. నీళ్ళ కోసం, విద్యుత్ కోసం ధర్నాలు జరుగుతున్నాయని.. ముందు వాటి గురించి మాట్లాడాలని హితవుపలికారు. తిట్ల దండకం



మాట్లాడితే చివాట్లు తప్ప ఉత్తమ్ సీఎం కాలేరన్నారు. సాగునీటి ధర్నాలు ఇలానే కొనసాగితే యాసంగి నాటికి ప్రజల్లో తిరగలేరన్నారు. ప్రజా ధనంతో హెలికాప్టర్లలో తిరుగుతూ ఉత్తమ్ సొల్లు మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు. సాగు నీరు అందించలేక ఇరిగేషన్ మంత్రిగా ఉత్తమ్ విఫలం అయ్యారన్నారు. చేతకాకపోతే మంత్రి పదవిపై ఉత్తమ్ పునరాలోచన చేయాలన్నారు. కాళేశ్వరం నీటిని అందించకపోతే కాంగ్రెస్ నాయకులకు రైతులతో దెబ్బలు తప్పవని హెచ్చరించారు

## హైడ్రా యాక్షన్ షురూ..

-మొదటిపేజీ తరువాయి

పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. హైదరాబాద్‌లో సిపి అవినాష్ మహంతి కేసులను నమోదు చేశారు. చందానగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుధామ్స్, బాచుపల్లి ఎంఆర్ఓ పై కేసు నమోదు అయ్యింది. మేడ్చల్ మల్కాజ్గిరి ల్యాండ్ రికార్డ్స్ హెచ్ఎండీఏ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ సుధీర్ కుమార్‌పై కేసు నమోదు చేశారు. హెచ్ఎండీఏ సిటీ ప్లానర్ రాజకుమార్‌పై, నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణపై కేసులు నమోదు చేశారు. హైడ్రా సిఫారసులతో ఆరుగురు అధికారులపై పోలీసులు కేసులు ఫైల్ చేశారు.

మరోవైపు.. మియాపూర్ అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. మియాపూర్ చెరువులో అక్రమ కట్టడాలు చేసిన బిల్డర్‌పై కేసు నమోదు చేశారు. మ్యాప్స్ ఇన్ఫ్రా యజమాని సుధాకర్ రెడ్డిపైన రెవెన్యూ అధికారులు కేసు నమోదు చేశారు. మ్యాప్స్ కంపెనీ సుధాకర్ రెడ్డితో పాటు పలువురుపై అధికారులు కేసులు నమోదు చేశారు. హైడ్రా సిఫార్సు మేరకు కేసులు నమోదు అయ్యాయి. ఎర్రగుంట చెరువులో ఆక్రమణలు చేసి బహుల అంత భవనాలను మ్యాప్స్ నిర్మించింది. ఈర్ల చెరువులో బహుళ అంతస్థుల భవనలు నిర్మించిన ముగ్గురిపై బిల్డర్స్‌పై కేసులు నమోదు అయ్యాయి. స్వర్ణలత, అక్కిరాజు శ్రీనివాసులపై రెవెన్యూ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ ముగ్గురు బిల్డర్స్ ఈర్ల చెరువులో అక్రమంగా బహుళ అంతస్తులు నిర్మించినట్లు అధికారులు గుర్తించారు.

## కొత్త రెవెన్యూ చట్టం రూపకల్పనపై దృష్టి సారించాలి

-మొదటిపేజీ తరువాయి



ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికి, పరిస్థితులకు తగినట్లు భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షలకు అనుగుణంగా కొత్త రెవెన్యూ చట్టం తీసుకురాబోతున్నామన్నారు. రెవెన్యూ చట్టం లోపభూయిష్టంగా ఉండడంతో రైతులు, భూ యజమానులు కష్టాలుపడ్డారని.. ధరణితో భూ సమస్యలు పెరిగాయన్నారు. తప్పులు పునరావృతం కాకుండా ఉండేలా మేధావులు, నిపుణులు, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, రైతులు, సామాన్య ప్రజల నుంచి కూడా అభిప్రాయాలను స్వీకరించామన్నారు.

ముసాయిదాపై ఈ నెల 2న శాసనసభలో చర్చించి అదేరోజు హైదరాబాద్‌లోని భూపరిపాలన ప్రధాన కార్యాలయంలో పబ్లిక్ డొమైన్‌లో పెట్టామన్నారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో వర్క్‌షాప్‌లు సైతం నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాస్థాయిలో నిర్వహించిన వర్క్‌షాప్‌లలో వచ్చిన సూచనలను ఒకే నివేదిక రూపంలో కలెక్టర్లు వెంటనే భూపరిపాలన కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో జరిపిన ప్రజాభిప్రాయ సేకరణలో పెద్ద ఎత్తున సూచనలు వచ్చాయన్నారు. లిఖిత పూర్వకంగా, ఈ-మెయిల్ ద్వారా సూచనలు వచ్చాయన్నారు. సామాన్యులు సైతం పలు సూచనలు చేశారని, అమలు చేసేవారికి అవగాహన ఉండేలా రైతులకు, సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవినీతి రహితంగా చట్టాన్ని తీసుకురాబోతున్నామన్నారు.

## ఎ ఒక్క పథకాన్ని అయినా సంపూర్ణంగా అమలు చేస్తున్నారా?: హరీశ్‌రావు



హైదరాబాద్: గృహజ్యోతి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అటకెక్కిస్తున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పటికే ఆ పథకాన్ని తూతూ మంత్రంగా అమలు చేస్తున్నారని విమర్శించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు డబ్బా కొట్టుకుంటున్నారని, వాస్తవానికి మాత్రం పేదల నుంచి బిల్లులు వసూలు చేస్తున్నారని చెప్పారు. జీరో బిల్లులు జనరేట్ కాలేదనే నెపంతో పేదల నుంచి పెండింగ్ బిల్లులు వసూలు చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఒకమాట, అధికారంలోకి వచ్చాక మరోమాట అంటూ దుయ్యబట్టారు. మ్యానిఫెస్టోలో చెప్పిన ఆరు గ్యారెంటీలు 13 హామీల్లో ఒక్క పథకాన్ని అయినా సంపూర్ణంగా అమలు చేస్తున్నారా అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

**రేవంత్ రెడ్డి యూ ఆర్ ఏ ఫెయిల్యూర్ చీఫ్ మినిస్టర్.. మండిపడ్డ హరీశ్‌రావు**

రేవంత్ రెడ్డి యూ ఆర్ ఏ ఫెయిల్యూర్ చీఫ్ మినిస్టర్.. నువ్వు పూర్తిగా విఫలం అయిపోయావు అంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విద్యాశాఖ ముఖ్యమంత్రి దగ్గరే ఉంది, సోషల్ వెల్ఫేర్ కూడా ముఖ్యమంత్రి దగ్గరే ఉంది మీ శాఖలోనే ఈ రకంగా జరుగుతుంటే నువ్వు ఫెయిల్యూర్ చీఫ్ మినిస్టర్ అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లాలోని పాలమాకుల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రేవంత్ మాటలు కోటలు దాటుతాయి.. చేతల్లో మాత్రం శూన్యం. విద్యాశాఖ, సోషల్ వెల్ఫేర్ సీఎం దగ్గరే ఉన్నాయి. కానీ హాస్టల్ విద్యార్థులకు అందాల్సిన కాస్మోటిక్ ఛార్జిలు అందడం లేదు. మెస్ బిల్లులు విడుదల చేయడం లేదు. పిల్లలకు పురుగులతో కూడిన అన్నం పెడుతున్నారు. మీ శాఖలోనే ఈ రకంగా జరుగుతుంటే యూ ఆర్ ఏ ఫెయిట్యూర్ చీఫ్ మినిస్టర్. యూ ఆర్ ఫెయిల్ టేక్ కేర్ ఆఫ్ ద స్కూల్స్ అండ్ రెసిడెన్సియల్స్ స్కూల్స్.. నీవు పూర్తిగా విఫలం అయ్యావు. మాటలు కాదు.. యాక్షన్‌లో చేసి చూపించు. పిల్లల గురించి ఆలోచించు అని హరీశ్‌రావు సూచించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఎలా గుంజుకుందాం.. ప్రతిపక్షాల గొంతు ఎలా నొక్కుదాం.. ఎలా ఇబ్బంది పెడుదామని ఆలోచిస్తున్నావు.. పాలన వదిలిపెట్టావు. నేల విడిచి సాము చేస్తున్నవ్. పిల్లలకు కడుపు నిండా అన్నం పెట్టు. చక్కగా చదువు చెప్పే పని చేయ్. ఆ పని చేత కాదు. మాట్లాడితే అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టే పని చేస్తున్నారు. ఇప్పటికైనా ఆ పిల్లలను చూసి సోయి తెచ్చుకుని గురుకులాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్రానికి వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ..

హైదరాబాద్: బంగాళాఖాతం(%ధ్జుఎ శీట దీవఅస్త్రుశ్రీ%)లో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తెలంగాణ రాష్ట్రానికి వాతావరణ శాఖ రెడ్ అలర్ట్(%=వ౹సా౹శ్రీవతీ%) జారీ చేసింది. మధ్య బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర అల్పపీడనం ఇవాళ(శనివారం) ఉదయం వాయగుండంగా మారింది. దీంతో ఇవాళ, రేపు తెలంగాణ వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు, అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ప్రస్తుతం బంగాళాఖాతంలోనే వాయుగుండం కొనసాగుతోంది. ఆదివారం తెల్లవారుజామున కళింగపట్నం, విశాఖపట్నం, గోపాల్ పూర్ తీర ప్రాంతాల్లో తీరం దాటే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. నల్గొండ, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్, నారాయణపేట సహా పలు జిల్లాలో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

## సంపాదకీయం

# యుద్ధమేఘాలు కమ్ముకొంటున్నాయా!

ప్రపంచ దేశాలు 'అల్లీస్ (ఫ్రాన్స్, యుకె, యుయస్, యుయస్‌యస్‌ఆర్, చైనా, పోలాండ్)', 'ఆక్సిస్ (జర్మనీ, జపాన్, ఇటలీ)' అనబడే రెండు జట్లుగా ప్రపంచ ముఖ్య దేశాలు విడిపోయి 1939 నుంచి 1945 వరకు జరిగిన భీకర 2వ ప్రపంచ యుద్ధంలో పాల్గొనడం మనకు తెలుసు. ప్రపంచవ్యాప్తంగా 30 దేశాలకు చెందిన 100 మిలియన్ల జనాభా పాల్గొనడం, 85 మిలియన్ల సైనిక/సామాన్య ప్రజల అపార ప్రాణ నష్టం, తొలి అణుబాంబుల విధ్వంసకర (హిరోషిమ, నాగసాకి) భయానక అనుభవాలు, యుద్ధ అనంతర కరువులు, వ్యాధుల వ్యాప్తి పీడలు, ఆస్తి విధ్వంసాలు, మారణహోమం, నరమేధం, అపార ఆర్థిక కుదుపులతో ప్రపంచ చరిత్రలోనే అత్యంత చేదు అనుభవాలను చవిచూశాయి. 'ఆక్సిస్' వర్గపు జర్మనీ, జపాన్ తదితర దేశాలు అపార ఆస్తి ప్రాణ నష్టాలను నమోదు చేసుకోవడం, కనీసం 12 మిలియన్ల ప్రాణ నష్టం జరగడం అత్యంత బాధాకరం. విజేతలైన 'అల్లీస్' వర్గంలో కూడా దాదాపు 61 మిలియన్ల ప్రాణ నష్టం జరిగిందని తెలుస్తున్నది. ఒక్క సోవియట్ యూనియన్లోనే 27 మిలియన్లు, జర్మనీ 5.3 మిలియన్లు, చైనా 7.5 మిలియన్ల ప్రాణాలను కోల్పోవలసి వచ్చింది. వరల్డ్ వార్-2లో సహితం దాదాపు 87,000 మంది సైనికులు, లక్షకు పైగా సామాన్య జనం ప్రాణ త్యాగం చేశారు. 01 సెప్టెంబర్ 1939న హిట్లర్ నాజీ జర్మనీ సేనలు పోలాండ్‌పై దండయాత్ర చేయడంతో 2వ ప్రపంచ యుద్ధానికి బీజాలు పడ్డాయి. ఈ దాడిని ఖండించిన యుకె, ఫ్రాన్స్ దేశాలు 03 సెప్టెంబర్‌న జర్మనీపై యుద్ధం ప్రకటించడంతో భీకర ప్రపంచ యుద్ధం విధ్వంసక జడలను విప్పడం, ప్రపంచ దేశాలు రెండు గ్రూపులుగా విడిపోవడంతో యుద్ధ తీవ్రత మానవాళి మనుగడను ప్రశ్నార్థకం చేసింది. హిట్లర్ ఆత్మహత్య చేసుకోవడంతో జర్మనీ దురాక్రమణ చేసిన భూమిని వదిలేయడం, 08 మే 1945న బేషరతుగా జర్మనీ ఓటమిని అంగీకరించడం జరిగింది. ఓటమిని అంగీకరించని జపాన్‌లోని హిరోషిమ 06 ఆగష్టు 1945), నాగసాకి (09 ఆగష్టు 1945) నగరాలపై రెండు అణుబాంబులు వేయడంతో జపాన్ ఓటమిని అంగీకరించడం(15 ఆగష్టు)తో 2వ ప్రపంచ యుద్ధం 02 సెప్టెంబర్ 1945న ముగిసినట్లు ప్రకటన వెలువడింది. మారుతాయని అంగీకరించి, ప్రపంచ యుద్ధాలను నిరోధించడంలో భాగంగా నాటి అగ్రరాజ్యాలైన యుయస్, రష్యా, యుకె, ఫ్రాన్స్, చైనా సభ్యుల శాశ్విత సభ్యత్వంతో కూడిన 'ఐరాస భద్రతా మండలి'ని ఏర్పాటు చేయడం మనకు విధితమే. అనంతర అర్థ శతాబ్దకాలం పాటు అమెరికా, సోవియట్ యూనియన్‌ల మధ్య ప్రచ్ఛన్న యుద్ధ మేఘాలు కమ్ముకోవడం కూడా చూశాం. ఓ వైపు 24 ఫిబ్రవరి 2022 నుంచి ఉక్రెయిన్ - రష్యా యుద్ధం, మరో వైపు 07 అక్టోబర్ 2023 నుంచి ఇజ్రాయిల్‌తో పాలస్తీనా యుద్ధంతో పాటు లెబనాన్/ఇరాన్‌లు కూడా ఇజ్రాయిల్‌పై దాడులకు ఉపక్రమించడం తీవ్ర రూపం దాల్చుతూ నెలలు, సంవత్సరాలు దాటుతూ మరో ప్రపంచ యుద్ధానికి దారి తీస్తున్నట్లు తోస్తున్నది. గతంలో జరిగిన ఇలాంటి రక్తపాత యుద్ధాలతో పాటు నేటి యుద్ధాలు కూడా ప్రపంచ మానవాళికి అద్వితీయ గుణపాఠాలను నేర్పుతున్నాయి. యుద్ధాలు ఎవరు గెలిచిన మారణహోమం, మానవ వనరుల విధ్వంసం తప్పనిసరి అవుతున్నది. రెండు ప్రపంచ యుద్ధాలు పరిచయం చేసిన అపార మారణహోమం నుంచి మనందరిలో ఆత్మ విమర్శలకు దారులు తెరవాలి. శతాబ్దం దాటిన ప్రపంచ యుద్ధం-1, 75 ఏండ్ల దాటిన 2వ ప్రపంచ యుద్ధ క్షేత్రాల్లో కోట్ల ప్రాణాలు గాల్లో కలవడం, అపార ఆస్థి నష్టం నమోదు కావడం మనకు హెచ్చరిక కాలాలి. 3వ ప్రపంచ యుద్ధమే జరిగితే అత్యాధునిక ఆయుధాలు, అణు బాంబు విధ్వంసాలతో భూమి క్షణాల్లో బద్దలు కావడం ఖాయమని తెలుసుకోవాలి. ఓడిన వారు సర్వస్వాన్ని, గెలిచిన వారు భవిష్యత్తు తరాలను కోల్పోతారు. అమెరికాతో ఉత్తర కొరియా, ఇండియాతో చైనా/పాక్, తైవాన్‌తో చైనా దేశాల మధ్య అనాదిగా ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం నెలకొని ఉంది. ఒకవేళ 3వ ప్రపంచ యుద్ధమే జరిగితే శక్తివంతమైన క్షిపణులు (మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్), అణ్వాయుధాల అమ్ముల పొదలు భూగోళం దద్దరిల్లేలా గర్జనలు చేయనున్నాయి. సిరియా, అఫ్ఘానిస్థాన్, ఉత్తర కొరియాలు ప్రపంచ శాంతికి విఘాతాలుగా మారుతున్నాయి. వీటికి తోడుగా నేడు మరో 67 దేశాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం నెలకొని ఉంది. నేడు ఏ రెండు అతి చిన్న దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైనా, మరో ప్రపంచ యుద్ధానికి కారణం కావచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం 24 ఫిబ్రవరి 2022న ప్రారంభమై నేటికీ కొనసాగుతున్నది. ఇప్పటికే ప్రపంచ దేశాలు రష్యా, ఉక్రెయిన్‌ల పక్షాన చేరడం, యుద్ధ సామాగ్రిని అందించడం, సంఘీభావాన్ని వ్యక్తం చేయడంతో గత 19 నెలలుగా యుద్ధం జరుగుతూ అపార నష్టాలకు కారణం అవుతున్నది. ఈ యుద్ధంలో ఇరుపక్షాలకు చెందిన 5 లక్షల మంది మరణించడం లేదా గాయపడడం జరిగినట్లు అంచనాలు వెలువడుతున్నాయి. డిజిటల్ కాలంలో యుద్ధం ప్రమాదకరమని, యుద్ధాలతో సమాధానాలు దొరకవని, శాంతియుత వాతావరణంలో చర్చల ద్వారానే శాశ్వత పరిష్కారాలు లభిస్తాయని నమ్మవలసిందే. ఒకవేళ యుద్ధానికే కాలుదువ్వితే ఇరుపక్షాల వైపు ప్రపంచ దేశాలు చేరి మరో ప్రపంచ యుద్ధ వాతావరణం నెలకొనడం, మానవాళి/సకల ప్రాణి కోటి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని హెచ్చరికలు వినిపిస్తున్నాయి. బాధ్యతగల పౌరులు అందరూ ప్రపంచ దేశాలు శాంతి పావురాలను ఎగురవేస్తూ, వసుదైక కుటుంబ భావనలకు పట్టాభిషేకం చేస్తూ, సర్వమానవాళి సంక్షేమ దిశగా అడుగులు వేయాలని ఆశిద్దాం.

# శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం నేపథ్యం

నిజాం రాజ్యంలో తొలి తెలుగు గ్రంథాలయం స్థాపన ఎప్పుడు ఎక్కడ జరిగిందో చాలా మందికి తెలియదు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం హైదరాబాదులోని ప్రాచీన గ్రంథాలయము. అప్పటి రాంకోఠిలో గల రావిచెట్టు రంగారావు బంగాళాలో స్థాపించడం జరిగింది. తొలుత కొంతకాలం తమ బంగళాలోనే నిర్వహించబడ్డ భాషా నిలయానికి రావిచెట్టు సహధర్మ చారిణి లక్ష్మీ నరసమ్మ సేవలను అందించేది. ఆమెనే శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయముకు అవసరమైన ఇల్లు కొనడానికి 3,000 రూపాయలు విరాళ మివ్వగా, ఆ డబ్బుతో ఇప్పుడు సుల్తాన్ బజార్‌లో భాషా నిలయం భవనం ఉన్న చోటనే 1910లో ఒక పెంకుటిల్లు కొని, కొన్ని మార్పులు చేసి అందులో గ్రంథాలయం నెలకొల్పడం విశేషం. తెలుగంటే వారికి వల్లమాలిన అభిమానం గల రంగారావు, కొమర్రాజు లక్ష్మణరావుతో కలసి శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం, తర్వాత విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలిని స్థాపించారు. ఒక సంస్కృత గ్రంథాలయాన్ని స్థాపించి, దాని అభివృద్ధికి తోడ్పడి "శ్రీ శంకర భగవత్పూజ్యపాద గీర్వాణరత్న మంజూష" అన్న పేరుతో సంస్కృత గ్రంథాలయాన్ని ఆ గ్రంథాలయంలో కలిపారు. అందులో చతుర్వేదాలు, దశోపనిషత్తులు, అష్టాదశ పురాణాలు, కావ్యాలు, నాటకాలు ఇత్యాది సంస్కృత ప్రబంధాలెన్నో కొనుగోలు చేసి సేకరించి పాఠకుల సౌకర్యార్థం ఉంచారు. ఈ గ్రంథాలయం తాలూకు రెండువేల రూపాయల విలువపై వచ్చే వడ్డీతో ప్రతియేట కొత్తగా వచ్చే సంస్కృత గ్రంథాలు కొనుగోలు చేసేవారు. అలా గ్రంథాలయం మొదట రంగారావు ఇంట్లోనే స్థాపించ బడింది. ఈ గ్రంథాలయం సెప్టెంబర్ 1, 1901 సంవత్సరంలో (ప్లవ నామ సంవత్సరం శ్రావణ బహుళ తదియ ఆదివారం) హైదరాబాదులోని రామ కోటి ప్రాంతంలో స్థాపించ బడింది. ఇది తెలంగాణా ప్రాంతంలో మొదటి గ్రంథాలయం. దీని స్థాపనతో ప్రారంభమైన నిజాం రాష్ట్ర ఆంధ్రోద్యమం తెలంగాణా ప్రజలలో చైతన్య కలుగజేసి తెలుగు భాషా సంస్కృతుల పునరుజ్జీవనానికి అపారమైన కృషి జరిపింది. నాటి వ్యవస్థాపక సమావేశానికి పాల్వంచ, భద్రాచలం సంస్థానాధిపతి రాజా పార్థసారథి అప్పారావు అధ్యక్షత వహించారు. ఆ గ్రంథాలయం తొలి అధ్యక్షుడుగా రాజానాయని వెంకట రంగారావు బహదూర్, కార్యదర్శిగా రావిచెట్టు రంగారావు ఎన్నికయ్యారు. ఆనాటి సభలో పాల్గొన్న



పెద్దలలో మునగాల రాజా నాయని వెంకట రంగారావు, రఘుపతి వెంకటరత్నం నాయుడు, డా. ఎం.జి.నాయుడు, ఆదిపూడి సోమనాథరావు, శ్రీ మైలవరపు నరసింహశాస్త్రి, రావిచెట్టు రంగారావు, ఆదిరాజు వీరభద్రరావు, కొఠారు వెంకట్రావు నాయుడు పేర్కొనదగినవారు. ఈ సంస్థ ప్రథమ గౌరవ కార్యదర్శి రావిచెట్టు రంగారావు 1910లో స్వర్గస్థులు కాగా, ఆయన స్థానంలో కర్పూరం పార్థసారథి నాయుడు కార్యదర్శిగా గ్రంథాలయానికి స్వంత భవనం నిర్మించాలని సంకల్పించారు. రంగారావు సతీమణి శ్రీమతి రావిచెట్టు లక్ష్మీ నరసమ్మ గారు భాషా నిలయానికి అవసరమైన ఇల్లు కొనడానికి 3,000 రూపాయలు విరాళం ప్రకటించారు. దానితో ఇప్పుడు సుల్తాన్‌బజార్ లో భాషా నిలయం భవనం ఉన్న చోటనే 1910లో ఒక పెంకుటిల్లు కొని, కొన్ని మార్పులు చేసి అందులో గ్రంథాలయం నెలకొల్పడం జరిగింది. 1915 సంవత్సరంలో ఆంధ్ర పితామహుడిగా ప్రసిద్ధిచెందిన శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులు కార్యదర్శి పదవిని చేపట్టిన తర్వాత పాత ఇల్లు స్థానంలో కొత్త భవనం నిర్మించడానికి దీక్ష వహించారు. నాయని వెంకట రంగారావు, కర్పూరం పార్థసారథి, నాంపల్లి గౌరీశంకర వర్మ, లాల్ జీ మేఘ్ జీల ఆర్థిక సహాయంతో నూతన భవన నిర్మాణం జరిగింది. ఈ భవనానికి ప్రఖ్యాత విద్యావేత్త కట్టమంచి రామలింగారెడ్డి సెప్టెంబర్ 30, 1921 తేదీన ప్రారంభోత్సవం చేశారు. భాషా నిలయం జంట నగరాలకే కాక తెలంగాణ ప్రాంతపు తెలుగు వారందరికీ కూడలి స్థలమైనది. ఉత్సవాలు, ప్రసంగాలు, సభలు, సమావేశాలు జరుపుకోవడానికి మంచి అవకాశం కలిగింది. శ్రీ కృష్ణదేవ రాయలు జయంతి ఉత్సవంతో ప్రారంభించి నన్నయ, తిక్కన, పోతన, వేమన మొదలైన మహాకవుల జయంతి ఉత్సవాలను ప్రతియేట జరుపుతూ ఉండేవారు. ప్రాచీన కవులే కాక కందుకూరి, గురజాడ, గిడుగు, కొమర్రాజు వంటి ఆధునిక భాషా సేవకుల జయంతులు, వర్ధంతులు కూడా జరుప సాగారు. భాషా నిలయం స్థాపన జరిగి 25 సంవత్సరాల రజతోత్సవాలను 1927 ఫిబ్రవరి 16, 17, 18 తేదీలలో కావ్యకంఠ గణపతి శాస్త్రి అధ్యక్షతన జరిగాయి. అప్పటి గౌరవ కార్యదర్శి బూర్గుల రామకృష్ణా రావు ప్రధాన పాత్ర పోషించి రజతోత్సవ సంచిక ప్రచురించారు. దీని స్వర్ణోత్సవాలు 1952 సెప్టెంబరు 1వ తేదీనుండి మూడు రోజులపాటు అప్పటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు అధ్యక్షత వైభవంగా జరిగాయి. అప్పటి ఆంధ్ర ప్రభుత్వ ఆస్థానకవి శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి ప్రారంభోత్సవం చేశారు. భాషా నిలయ వజ్రోత్సవాలు 1962 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అధ్యక్షతన జరిగిన మూడు రోజుల ఉత్సవాలు నిర్వహించి వివిధ వజ్రోత్సవ సంచికను ప్రచురించారు. భాషా నిలయపు అమృతోత్సవం 1977లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు నేతృత్వంలో అత్యంత వైభవంగా జరిగాయి. శతాబ్ది ఉత్సవాలు 2002 సెప్టెంబర్ 16వ తేదీన భాషా నిలయం ప్రాంగణంలో అత్యంత వైభవంగా జరిగాయి. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఉత్సవాలను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగాక 2016 జూన్ 29నుండి తెలుగు భాషా నిలయంగా పేరు మార్చుకుని, సాహితీ ప్రియులకు ఉపకరిస్తున్నది. 2015 అక్టోబర్ 29నుండి నుండి సీనియర్ జర్నలిస్టు ఉడయవార్లు కార్యదర్శిగా, ప్రభుత్వ సలహాదారు కే.వీ. రమణాచారి గౌరవ అధ్యక్షులుగా, స్వాతంత్ర సమర యోధులు నూతి శంకర్ రావు కార్యనిర్వాహక అధ్యక్షులుగా, నేటికీ, సాహిత్య సభలూ, సమావేశాలు జరిపిస్తున్నారు. 2016లో రావిచెట్టు రంగారావు దంపతుల విగ్రహాలను ఆవిష్కరించారు. మూలనిధిని సమకూర్చుకుని, వడ్డీ డబ్బులతో తెలుగు భాషా పరిరక్షణకు పాటుపడిన మహనీయుల స్మృత్యర్థం మాసానికి ఒకసారి జయంతి వేడుకలు నిర్వహించి, వారి పేర్ల మీద 9 అవార్డులు, నగదు అందిస్తున్నారు.

# ఆహారంపై అవగాహన అవసరం


జాతీయ పోషకాహార వారోత్సవం (ఎన్ఎన్‌డబ్ల్యు) పోషణ, ఆరోగ్య సంబంధిత సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారిస్తుంది. ఆరోగ్యం మరియు సంక్షేమం ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరిలోనూ అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 1 నుండి 7వ తేదీ వరకు ఈ వారోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ బృహత్ కార్యక్రమ ప్రచారాన్ని 1982లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. పోషకాహార లోపం వల్ల ప్రభావాలు, కారణాలు, ప్రతికూల చర్యలను హైలైట్ చేసి ప్రజలలో ఆరోగ్యకరమైన జీవనం, మంచి ఆరోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. జీవించడానికి ప్రాథమిక అవసరంలో మొదటి స్థానంలో ఆహారమే ఉంటుంది. ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించడం అసంభవం. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బు సంపాదించినా, ఇంకొకరు రోజంతా ఏసీ గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా... కడుపు నింపు కోవడానికే. కోటి విద్యలు కూటి కోరకే.. ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. అయితే ఆ తినడంలో పోషక పదార్థాలపై ఏ మాత్రం దృష్టి పెట్టక పోవడం అనారోగ్యానికి హేతువు అవుతున్నది. ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగుతామనో, లావు అయిపోతామనో అనేక కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండి లేక అవస్తలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదురుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. ప్రతి ఒక్కరూ ఎలాంటి జబ్బుల బారిన పడకుండా, ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన పెంపొందించు కోవాలి. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసు కోవాలి. చిన్నారులకు కనీసం 9నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బా పాలను అలవాటు చేస్తే.. అప్పటి నుంచే వారిలో పోషకాహార లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతో పాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినకలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గు చూపడం... ఇలా ఎన్నో కారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటు లోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం



పట్టణాలు, నగరాలలో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70 శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాలవల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరువు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 75 దాటింది. దాదాపు 22 దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోవే) పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది. భారతీయులు రోజూ కనీసం 400 గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. పోషకాలు అధికంగా ఉండే ఆహారం శక్తిని అందిస్తాయి. పండ్లు, కూర గాయలు, పప్పు ధాన్యాలతో పాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బబ్బెర్లు, జీడిపప్పు, బాదం పప్పు, వాల్ నట్స్ వంటిని ప్రతి రోజూ తీసుకోవాలి. రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు, చెక్కర, ఉప్పు వాడకాన్ని చాలా తక్కువగా వాడటం ఉత్తమం. 50 శాతం కేలరీలు అందిస్తున్న పంటలు 8 రకాలు ఉన్నాయి. బార్లీ, బీన్స్, వేరుశెనగ, మొక్కజొన్న, వరి, జొన్న, గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలో భాగం చేసుకోవాలి. తాజా పండ్లు, గోధుమ రొట్టె, బ్రౌన్ రైస్, పాలు, పెరుగు, జున్ను వంటి పాల మొక్కల ఆధారిత ప్రత్యామ్నాయాలు, బలవర్ధకమైన బాదం లేదా సోయా పాలు తగినంత ద్రవాలు, ఎక్కువగా తియ్యగా ఉండే పానీయాల వంటి వాటిని తీసుకుంటే పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఎర్ర మాంసం, చికెన్, చేపలు, ఆకుకూరలు, బీన్స్, కాయ ధాన్యాలు మరియు కాయలు వంటివి ఐరన్ యొక్క మంచి వనరులు. విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని ఐరన్ కలిగిన శాఖాహార వంటి వాటితో కలిపి తినడం వల్ల పోషణ మెరుగు పడుతుంది. ప్రసవ సమయంలో ఉన్న మహిళలకు పుట్టుకతో వచ్చే లోపాలను తగ్గించడానికి తగినంత ఫోలేట్ (ఫోలిక్ యాసిడ్) తీసుకోవడం ఉత్తమం. వంట గదిలో తయారు చేసిన కూరగాయలు, బీన్స్, జున్ను, పెరుగు వంటి వాటిని తీసుకోవడం ఉత్తమం. ఎక్కువ భాగం కేలరీలు ఉన్న వాటిని తీసుకుంటే ఆరోగ్యానికి శ్రేయస్కరం. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. బిస్కెట్లు, కుకీలు, కేకులు మరియు స్వీట్లు వంటి ప్యాకేజీ చేసిన ఆహారాలను తగ్గించాలి. వీలైన మేరకు ఇంట్లో వండిన ఆహారాన్నే తీసుకోవాలి. తీసుకునే ఆహారంలో నాణ్యతను గుర్తించడం అత్యంత అవసరం.

# సేవ దృక్పథంతో పనిచేసే ఉపాధ్యాయులు చిరకాలం గుర్తుండిపోతారు





**తీదేడుమాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి**

**చింతపల్లి, ఆగస్టు 31 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులకు విద్యను అందించిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఆ గ్రామాల ప్రజలు, విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు సేవా దృక్పథంతో పనిచేసిన ఉపాధ్యాయుల ను చిరకాలం వారి మదిలో చెరగని ముద్ర వేసుకుంటారని తీదేడు మాజీ సర్పంచులు, కాయితి జితేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్ లు అన్నారు. శనివారం ఎంపీపీ ఎస్ తీదేడు పాఠశాలలో ఇటీవల జరిగిన ఉపాధ్యాయ ఉద్యోగ బదిలీలలో భాగంగా మండల ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలుగా సింగిరెడ్డి రేణుక విచ్చేసి నేడు ఉద్యోగ పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ఆ పాఠశాలలో రేణుక మేడం దంపతులకు ఆ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది , గ్రామ పెద్దలు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు,పాల్గొని ఘనంగా పూలమాలలు శాలువాతో సన్మానించి పదవి విరమణ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ఈ సభ జరిగింది. ఈ సందర్భంగా పదవి విరమణ గ్రహీత రేణుక మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతలు అందుకున్న ప్రతి ఒక్కరికి పదవి విరమణ తప్పదని ఆమె పేరు కొన్నారు .గత పది పదిహేను సంవత్సరాల నుండి చింతపల్లి మండల కేంద్రంతో పాటు , మోదుగుల మల్లేపల్లి తేదేడు గ్రామాల్లో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తించానని చిన్నారి విద్యార్థులకు విద్య బోధించడం తనకెంతో సంతృప్తిగా ఉందన్నారు. విద్యార్థులకు తనకు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులకు ప్రేమానురాగ సద్బంధాలు కలిగిన ఉన్నాయి అన్నారు . ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు వారి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం లు కర్నాటి పద్మమ్మ, రాజ్యలక్ష్మి,టీఎస్ యుటి ఎఫ్ జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి, తీదేడు మాజీ ఉపసర్పంచ్ ధరణి పతి రమణారావు, గ్రామ పెద్దలు దాసరి మారయ్య, కొరివి యాదగిరి, కొరివి రాధాకృష్ణ, గుణమోని శ్రీను,గోవర్ధన్, టీఎస్ యుటిఎఫ్ సంఘ జిల్లా నాయకులు, వై శ్రీరాములు, గోన దేవకుమార్, గనిమల్ల శ్రీరాములు, మండలం పరిషత్ మాజీ అధ్యక్షులు లె%శీ%కల రామ్ రెడ్డి, చింతపల్లి మండలంలోని పాఠశాల ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు రేగటి లక్ష్మి, దాస శ్రీనివాస్, నారాయణరెడ్డి, దేవేందర్ రావు, చైతన్య,కవిత,అలివేలమ్మ,శ్రీను, పాఠశాల అధ్యాపక బృందం,లింగయ్య,ప్రభాకర్ రెడ్డి,సోఫియా బేగం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ విద్యార్థిని విద్యార్థులు, బంధుమిత్రులు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# పోచమ్మ విగ్రహప్రతిష్టలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి దంపతులు





**మంచాల, ఆగస్టు 31 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల పరిధిలోని చిత్తాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, మంచాల మండల జడ్పిటిసి మర్రి నిత్యా నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మర్రి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా ఆహ్వానించి సన్మానించారు, ప్రత్యేక పూజలు నిర్వహించిన మర్రి దంపతులు పోచమ్మ అమ్మవారి చల్లని దీవెనలతో చిత్తాపూర్ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో మంచాల మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, చిత్తాపూర్ మాజీసర్పంచ్ నాగరాజుగౌడ్,మాజీ వైస్ ఎంపీపీ భాషయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య,గ్రామ ముఖ్య నాయకులు సత్యనారాయణ,యాదయ్య,జంగయ్య, రవి,కృష్ణ, శర్మేశ్ ,రమేష్, శ్రీనివాస్,కృష్ణ,యువకులు,గ్రామ ప్రజలు బంధుమిత్రులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా అధికారులతో కలెక్టర్ శశాంక టెలికాన్ఫరెన్స్

**వాతావరణ శాఖ హెచ్చరించినందున ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం కలుగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులకు ఆదేశం.**




**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, ఆగస్టు 31 శాసనసభ న్యూస్ ప్రతినిధి** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం జిల్లా సంబంధిత అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రెవెన్యూ, మున్సిపల్, జిల్లా పరిషత్, ఇరిగేషన్, పంచాయత్ రాజ్, మెడికల్, విద్యుత్ శాఖ, రోడ్ భవనాల శాఖ, మిషన్ భగిరథ అధికారులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, ఏ విధమైన ఆకస్మిక విపత్తు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు, వరద ప్రాంతాల నుండి ప్రజలు వెళ్లకుండా తగు నిఘా పెట్టాలని అన్నారు. ముఖ్యంగా ఉధృతంగా పారే వద్ద మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తం చేయడంతో పాటు, మాన్ హోల్ లను తెరవకుండా నిఘా ఉంచాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఒక అధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. జిల్లా లో వరద ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాల నుండి ప్రజలను తరలించి పునరావాస శిబిరాలను ఏర్పాటు చేసే విషయంలో ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. కలెక్టరేట్ లో 040-23237416 నెంబర్ తో కంట్రోల్ రూం ప్రజలు సౌకర్యాల నిమిత్తం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏదైన అవసరాల, సమస్యలు ఎదురైతే సంప్రదించాలని తెలిపారు. భారీ వర్షాలు, వరదల వల్ల తీసుకునే జాగ్రత్తలపై ప్రజలను ఎప్పటికప్పుడు ప్రసార మాధ్యమాల ద్వారా చైతన్య పరచాలని అన్నారు. గ్రామాలు, పట్టణాలలోని మంచి నీటి వనరులైన ట్యాంకులు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు, అంటూ వ్యాధులు ప్రబల కుండా బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ లను చేపట్టాలని తెలిపారు. వైద్య బృందాలను అప్రమత్తం చేయాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తగు మందులను సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్యధికారికి ఆదేశించారు. భారీ వరదలు, వర్షాల వల్ల కొన్ని చోట్ల చేరువులకు స్థానికులు గండ్లు పెట్టె అవకాశం ఉందని, దీనివల్ల లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈవిధమైన చర్యలను పాల్పడకుండా నీటిపారుదల శాఖ అధికారులచే పర్యవేక్షించాలని సూచించారు. పోలీస్, నీటిపారుదల శాఖ, విపత్తుల నిర్వహణ శాఖ, పంచాయితీ రాజ్ తదితర శాఖలతో కలసి సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులు, సంబంధిత శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

# మల్లాపురం గ్రామంలో పిచ్చికుక్క సైర విహారం

**8 మందిని కరిచిన పిచ్చికుక్క. ఒకరికి తీవ్ర గాయాలు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలింపు.**

**పీఏ పల్లి అగస్టు 31 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** పెద్దఅడిశర్లపల్లి మండలం మల్లాపురం గ్రామంలో శనివారం ఉదయం ఐదున్నర గంటల నుంచి ఆరున్నర గంటల మధ్య ప్రాంతంలో పిచ్చికుక్క వీధుల వెంట తిరుగుతూ దారినవెళ్లే వారిని వెంటబడి మరీ కరిచింది. జనం తేరుకునే లోపే ఒకరి తర్వాత ఒకరిని గంట వ్యవధిలో ఎనిమిది మంది పై దాడి చేసింది. మాజీ సర్పంచ్ ఎడమ వెంకటయ్య 108 అంబులెన్స్ ఫోన్ చేసి రప్పించి కుక్క కాటుకు గురైన వారిని చికిత్స నిమిత్తం హుటాహుటిన దేవరకొండ ఆసుపత్రికి తరలించారు. అందులో మారుపాకుల పద్మ అనే ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం భాగ్యనగరానికి తరలించారు. ఒక్కసారిగా కుక్క జనాలపై దాడి చేయడంతో బెంబేలెత్తిన జనం కర్రలతో వెంటపడి తరిమి తరిమి కుక్కను చంపి వేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో శు ణకాలు,వరాహాలు, వానరాలు అధిక సంఖ్యలో స్వైర విహారం చేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి కనుక సంబంధిత అధికారులు చొరవ తీసుకొని కుక్కలను పట్టి దూర



ప్రాంతాలకు తరలించే విధంగా పరిష్కారం తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వింజమూరు గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు




**చింతపల్లి, ఆగస్టు 31 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** ప్రతి ఒక్కరు గ్రామ దేవతల అనుగ్రహం పొందాలని డిసిసి ఉపాధ్యక్షులు దొంతం సంజీవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ యాచారం యాదగిరి గౌడ్,బి ఆర్ ఎస్ మండల నాయకులు దండేట్కర్ ప్రసాద్ లు అన్నారు. శనివారం చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ కోట మైసమ్మ అమ్మవారికి, ముత్యాలమ్మ అమ్మవార్లకు, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మ వార్లకు పూజలు నిర్వహించారు. ప్రతిసంవత్సరం శ్రావణమాసంలో అమ్మ వార్లకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించినట్లయితే పాడిపంటలు సమృద్ధిగా పండి గ్రామానికి అంత మంచి జరుగుతుందని పూర్వీకులు ఈ ఆచారాన్ని కొనసాగిస్తూ ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. గ్రామ దేవతల అనుగ్రహం పొందినట్లయితే ప్రతి ఇంట సుఖ సంతోషాలతో ప్రజలు జీవిస్తారని ప్రజల నమ్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో దండేట్కర్ మోహన్, వింజమూరు జంగయ్య గౌడ్, రాధాకృష్ణ, జంగయ్య, గ్రామ పెద్దలు మహిళలు భక్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మురారి శెట్టి రాములమ్మ దశ దిన కర్మ



**మంచాల, అగస్టు 31 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల కేంద్రంలో జరిగిన సినీదర్శకులు మురారిశెట్టి లక్ష్మణ్ తల్లి మురారిశెట్టి రాములమ్మ దశదిన కర్మ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ప్రముఖ కవి ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, లయన్ కె.వి రమేష్ రాజు(మాజీ రైల్వే బోర్డు మెంబెర్ ), రమేష్ హజరి, మాజీ సూర్యాపేట జిల్లా పరిషత్ గుజ్జ యుగంధర్ రావు, మాజీ రెడ్కో ఛైర్మెన్, సతీష్ రెడ్డి, మాజీ కార్పొరేషన్1 ఛైర్మెన్ సుమిత్ర, సినీ నిర్మాత లక్ష్మణ్ కోణతం, రమేష్ మాదాసు, తదిరులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. అనంతరం మురారి శెట్టి లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు ప్రారామర్శించి భగవంతుడు మీకు మనో ధైర్యాన్ని ఇవ్వాలని కోరారు.

## డిండి ఆయకట్టు పరిధిలోని పంటలకు పూర్తి స్థాయిలో నీరు అందిస్తాం

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**దేవరకొండ, ఆగస్టు 31 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** డిండి ప్రాజెక్టు కింద సాగవుతున్న పంటలకు ప్రతి ఎకరానికి పంట కాలం పూర్తయ్యే వరకు సాగునీటిని అందిస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. డిండి ప్రాజెక్టులో నీటి మట్టం తగ్గిన విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు నీటి పారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా డిండి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నింపి పంటలు ఎండిపోకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి మరియు నీటి పారుదల శాఖ మంత్రివర్యులకు దేవరకొండ ఎమ్మెల్యే నేను బాలు నాయక్ రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## వేముల శ్రీకాంత్ మృతి బాధాకరం

**నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ, ఆగస్టు 31 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** డిండి మండలం తవక్లపూర్ గ్రామానికీ చెందిన వేముల శ్రీకాంత్ లండన్ లో ఉన్నత చదువులకు వెళ్లి అనారోగ్యంతో మరణించిన శ్రీకాంత్ మృతిబాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం తవక్లాపూర్ గ్రామంలోశ్రీకాంత్ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.శ్రీకాంత్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ముక్కమళ్ళ బాలయ్య, అరెకంటి రాములు, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,గోరేటి జైపాల్,వెంకటేశ్వర్ రావు,రజినీకాంత్,తదితరులు ఉన్నారు.

# గణేష్ మండప నిర్వహణదారులతో అధికారుల సన్నాహక సమావేశం.





**మాసాబ్ చెరువును పరిశీలించిన డీసీపీ సునీత రెడ్డి, సంబంధిత అధికారులు**

**తుర్కయంజాల్, ఆగస్టు 31 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మున్సిపాలిటీలు, మండలాలకు, వివిధ శాఖలకు చెందిన అధికారులతో గణేష్ మండప నిర్వహణ దారులతో తుర్కయంజాల్ రొక్కం సత్తిరెడ్డి గార్డెన్స్ లో శనివారం సమావేశం నిర్వహించడం జరిగింది. తుర్కయంజాల్ మున్సిపాలిటీలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం కాబోతున్న సందర్భంగా మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఏసీపీ రాజు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామ్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి , ఎంపీడీవో, సంబంధించిన సిఐలు, ఎస్సైలు, మాసబ్ చెరువులను, సందర్శించారు. గణేష్ మండపాల నిర్వహణదారులతో రొక్కం సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ లో మీటింగ్ ఏర్పాటు చేసి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాసాబ్ చెరువు వద్ద జాగ్రత్తలు ఏర్పాటు చేయాల్సిన, ప్రత్యేక క్రేన్లు, జెసిబి లు, లైట్స్, సీసీ కెమెరాలు,ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డిసిపి సునీత రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె శనివారం మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు నిర్వహించే భక్తులకు ముందస్తు జాగ్రత్తలతో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. ప్రతి ఒక్క గణేష్ మండపం వద్ద ప్రతి ఒక్కరూ సీసీ కెమెరా పెట్టుకోవాలని పోలీస్ డిపార్ట్మెంట్ సూచించిన తగు జాగ్రత్తలు, సూచనలకు అనుగుణంగా గణేష్ మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్త తీసుకుంటూ భక్తి శ్రద్దలతో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సీఐ రాఘవేందర్ రెడ్డి,ఎస్ రాజు, ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్లు కోసికే ఐలయ్య, రామాత్ కళ్యాణ్ నాయక్, కౌన్సిలర్లు, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, మేతరి అనురాధ దర్శన్, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, మాసబ్ చెరువు పరిరక్షణ సమితి అధ్యక్షులు బచ్చిగళ్ల రమేష్, , గణేష్ మండపం నిర్వాహకులు, అధికారులు పోలీసులు పాల్గొన్నారు.

# వరుసగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జనజీవనం అస్తవ్యస్తం





**కొండమల్లేపల్లి, ఆగస్టు 31 శాసనసభ న్యూస్:** బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా జిల్లాలో గత రెండు రోజులుగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించిన ఈ నేపథ్యంలో మరో మూడురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం కనిపిస్తోందని, నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు ముఖ్యమైన కార్యాలయాలలో కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పలు చోట్ల పిడుగులు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ ప్రకటించిందన్నారు. అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలు వణికిపోతున్నారు. శుక్ర, శనివారాల్లో జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలతో జనజీవనం స్తంభించింది. పలు ప్రాంతాలు మరోసారి పూర్తిగా నీట మునిగాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అవ్వడంతో జనజీవన కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడింది. ప్రధానంగా దేవరకొండ నియోజకవర్గం లోని దేవరకొండ, కొండమల్లేపల్లి, పీఏ పల్లి, డిండి, చందంపేట, చింతపల్లి, నేరేడుగొమ్ము తదితర మండలాల్లో ముసురుకు జనజీవనం స్తంభించింది. కొండమల్లేపల్లి మండలంలో మెయిన్ రోడ్డు, ఆర్టిసి బస్టాండ్, పాలకేంద్రం వాణిజ్యసముదాయం తదితర సెంటర్లలో నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఆకాశమంతా ముసురు ముసుగేయడంతో ఎవరూ బయటకు అడుగు వేయలేని పరిస్థితి ఏర్పడింది. రోజూ వారి పనులు చేసుకుంటున్న చిరు వ్యాపారులు, రోడ్లపై కూరగాయలు అమ్ముకునే వారు, డైలీ లేబర్ కార్మికులు, వ్యవసాయ కార్మికుల ఉపాధికి గండి పడింది. తోపుడు బళ్ళు, సైకిళ్లపై వ్యాపారాలు సాగించే వారంతా ఇళ్లకే పరిమితం అయ్యారు.

**ముసురుతో పొంచివున్న ముప్పు**

ఈ నేపథ్యంలో జిల్లా అంతా ముసురు కమ్మేసింది.



ఆకాశమంతా మేఘావృతమవ్వడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో పలువురు విష జ్వరాలు, డెంగూ, మలేరియా వంటి రోగాలతో సతమతం మవుతున్నారు. వందల సంఖ్యలో రోగులు ఆసుపత్రుల చుట్టూ వైద్యం కోసం తిరుగుతున్నారు. ఇదే తరుణంలో రెండు రోజులుగా ముసుగేసిన ముసురు కారణంగా వ్యాధులు మరింతగా విజృంభించే అవకాశం కనిపిస్తోంది. దీంతో ప్రజలకు రోగాల భయం పట్టుకుంది. ఇప్పటికే పలు గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణ అంతంత మాత్రంగానే ఉంది. దీంతో ఆయా గ్రామాల్లో సమస్యలు నెలకొన్నాయి. అధికారులు సరైన చర్యలు చేపట్టి పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలనే డిమాండ్ వ్యక్తం అవుతోంది. వర్షాలకు సంబంధించి అత్యవసర సమాచారం సహాయం కోసం ప్రజలు ఈ కంట్రోల్ రూమ్ లలో ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ల ద్వారా సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

(1) నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ -18004251442

(2)ట్రాన్స్కో నల్గొండ సర్కిల్ కంట్రోల్ రూమ్ నెంబర్ - 9440813326

(3)నల్గొండ డివిజన్ ట్రాన్స్కో కంట్రోల్ రూమ్ నెంబర్- 9542451160

(4)మిర్యాలగూడ ట్రాన్స్కో కంట్రోల్ రూమ్- నంబర్ 9493951399

(5)దేవరకొండ ట్రాన్స్కో కంట్రోల్ రూమ్- నెంబర్ 9440203717

(6)నీటిపారుదల శాఖకు సంబంధించిన నల్గొండ కంట్రోల్ రూమ్ నెంబర్- 998997950

(7)నాగార్జునసాగర్ హిల్ కాలనీ డివిజన్ కంట్రోల్ రూమ్ నెంబర్లి 8465080694 (8)జివి గూడెం కంట్రోల్ రూమ్ నెంబర్- 9948042977

(9)మాల్ డివిజన్ కు సంబంధించి కంట్రోల్ రూమ్ నెంబర్ - 9912534475

(10)పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన కంట్రోల్ రూమ్ నంబర్- 9059834706 ,7013694785

ప్రజలు వర్షం కారణంగా ఇబ్బందులకు గురైనా, లేదా ఏదైనా అత్యవసర సమాచారాన్ని తెలియజేసేందుకు సంబంధించి పైన పేర్కొన్న కంట్రోల్ రూమ్ నెంబర్లకు ఫోన్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## టి-సాట్లో ఆంగ్లంలోనూ గ్రూప్-1 పాఠ్యాంశ ప్రసారాలు

**సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి**

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో గ్రూప్-1 పోస్టుల భర్తీకి నిర్వహిస్తున్న పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం ఆంగ్ల భాషలోనూ డిజిటల్ పాఠ్యాంశ ప్రసారాలు అందిస్తున్నట్లు సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ప్రకటించారు. ఇప్పటికే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కోసం సుమారు 1200 గంటల తెలుగు పాఠ్యాంశ భాగాలు ప్రసారం చేసిన టి-సాట్ ఆగస్టు ఒకటవ తేదీ నుండి అక్టోబర్ 20వ తేదీ వరకు మేయిన్స్ పరీక్ష కోసం ప్రత్యేక పాఠ్యాంశాలు ప్రసారం చేస్తుందన్నారు. ఆంగ్ల మాధ్యమంలో పరీక్ష రాసే అభ్యర్థుల కోసం క్రాష్ కోర్స్ 100 అరగంట నిడివిగల పాఠ్యాంశ భాగాలను సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి అక్టోబర్ 20వ తేదీ వరకు ప్రసారం చేస్తున్నట్లు సీఈవో వివరించారు. టి-సాట్ నిపుణ ఛానల్ లో తెల్లవారు జామున నాలుగు గంటల నుండి ఐదు గంటల వరకు అదే రోజు సాయంత్రం ఏడు గంటల నుండి ఎనిమిది గంటల వరకు విద్య ఛానల్ లో పాఠ్యాంశాలు పున:ప్రసారం అవుతాయని వేణుగోపాల్ రెడ్డి వెల్లడించారు.

## ఫణిగిరి గుట్టపై నుంచి జాలు వారుతున్న జలపాతం

**శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలోకి చేరిన వర్షపు నీరు**

**సూర్యాపేట :** నాగారం మండలం ఫణిగిరి గుట్టపై శనివారం కురిసిన వర్షానికి జాలు వారుతున్న జలపాత దృశ్యాలు ఆకర్షించాయి. ఈ మేరకు కురిసిన వర్షానికి గుట్టపై నుండి వర్షపు నీరు మొత్తం గుట్ట కింద ఉన్న శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలోకి చేరుకున్నాయి. దీంతో జలపాతంలా వారుతున్న వర్షపు నీరు కండ్లకు కనువిందు చేశాయి.

## మున్సిపల్ సర్వసభ్య సమావేశం రసాభాస

**అదిలాబాద్ :** ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో రసాభాస చోటు చేసుకుంది. పట్టణంలోని మున్సిపల్ కు చెందిన ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీకు చెందిన కౌన్సిలర్లు ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఆదిలాబాద్ మున్సిపల్ స్థలాలు ఆక్రమాలకు గురవుతున్న మున్సిపల్ యంత్రాంగం ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు.

## జూరాల జలాశయానికి కొనసాగుతున్న వరద.. 45 గేట్లు ఎత్తివేత

**జోగులాంబ గద్వాల :** రాష్ట్రంలో మళ్లీ వర్షాలు దంచికొడుతున్నాయి. దీంతో ప్రాజెక్టులు నిండుకుండను తలపిస్తున్నాయి. జూరాల జలాశయానికి కూడా వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు 45 గేట్ల ద్వారా 3.26 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు ఇన్ఫ్లో 2.20 లక్షల క్యూసెక్కులుగా ఉంది.ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు నారాయణ పేట జిల్లా మక్తల్ మండలంలోని చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్కు వరద పోటెత్తింది. ప్రస్తుతం ప్రాజెక్టుకు 2400 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండడంతో 2 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగర్కర్నూల్ జిల్లాలో తిమ్మజిపేటలో 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదుకాగా, నాగర్కర్నూల్లో 8 సెం.మీ., అచ్చంపేటలో 7 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదయింది

## సీతా రామ స్వామి అనుగ్రహం పొందాలి

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ, అగస్ట్ 31 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** ప్రతి ఒక్కరు సీతా రామ స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం నేరడుగొమ్ము మండలం పేర్వల గ్రామంలో సీతారామ స్వామి దేవాలయం ధ్వజ స్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ ముక్కమల్ల బల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ అరెకంటి ముత్యాలమ్మ రాములు, మాజీ సర్పంచ్ బషీర్, పేర్వల వెంకటయ్య, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు ఉన్నారు.

## జన్మదిన వేడుకలలో దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ, ఆగస్టు 31 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** దేవరకొండ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పులిజాల జానీ కుమారుడి పుట్టిన రోజు వేడుకలలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ఆశీర్వదించారు. ఆయన వెంట ముక్కమల్ల బాలయ్య, అరెకంటి రాములు, వేముల రాజు,గాజుల రాజేష్,బోడ్డుపల్లి కృష్ణ, పగిడిమర్రి నాగరాజు,సతీష్,తదితరులు ఉన్నారు.

## ఘనంగా చింతపల్లి మండల కేంద్రంలో పెద్దమ్మ తల్లి బోనాలు



**చింతపల్లి, ఆగస్టు 31 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** చింతపల్లి మండల కేంద్రంలో యాదవ కులస్థుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలను చింతపల్లి మండల కేంద్రంలో గల పాత ఊరులో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో పెద్దమ్మతల్లికి బోనాలు సమ ర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఏడాది కూడా వర్షాన్ని లెక్కచేయకుండా మహిళలు సాంప్రదాయ పద్ధతిలో వస్త్రాలు ధరించి బోనాలు ఎత్తుకుని వేప మండలం చేతబూని డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య పురవీధులగుండా నృత్యాలు చేస్తూ ఆలయానికి చేరుకుని అమ్మవారికి, అదేవిధంగా గ్రామ దేవతలకు బోనాలు (నైవేద్యం) సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ బోనాల వేడుకల్లో యాదవ సంఘం గ్రామ పెద్దలు, యాదవ సోదరులు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేయడం జరిగింది.

## హైదరాబాద్-విజయవాడ హైవేపై వరదనీరు



**హైదరాబాద్, ఆగస్టు 31(శాసన సభ ప్రతినిధి )** హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై కోదాడ వద్ద భారీగా వాహనాలు నిలిచిపోయి. నందిగామ వద్ద వాగు పొంగడంతో హైవే పైకి వరదనీరు చేరింది. దీంతో హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలను ఖమ్మం వైపు మళ్లించారు. దీంతో కోదాడ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వాహనాలు ఎందుకు ఆగిపోయాయో తెలియక ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు.

## ప్రేయసి పిలిచిందని వెళ్లి అడ్డంగా బుక్


**హైదరాబాద్ :** గాజులరామారం కాల్పుల కేసును పోలీసులు ఛేదించారు.. కొద్ది రోజుల క్రితం ఒక బార్ ముందు పెట్రోల్ దొంగతనం చేస్తున్న వ్యక్తులను బార్ సిబ్బంది అడ్డగించారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. గాజులరామారం వద్ద ఉన్న ఒకౌ బార్ ముందు ఆగి ఉన్న వాహనాల నుంచి పెట్రోల్ దొంగతనం చేస్తున్న వ్యక్తులను బార్ సిబ్బంది అఖిలేష్ అడ్డుకున్నాడు.. అప్పటికే స్పాట్లో ఉన్న ముగ్గురు నిందితులు పూర్ణిమ, గౌతమ్, అజయ్లు బార్ సిబ్బందిపై దాడి చేసే ప్రయత్నం చేశారు. అయితే గొడవ పెద్దది కావడతో పూర్ణిమ తన స్నేహితుడు నరేష్కు ఫోన్ చేసింది. దీంతో హుటాహుటిన నరేష్ తనతో పాటు గ్యాంగ్ మొత్తాన్ని బార్ వద్దకు తీసుకువచ్చాడు.

# ఈ రసం తాగితే చాలు దీర్ఘకాలిక వ్యాధులు అన్ని దూరం అవ్వాల్సిందే?



జామకాయ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ప్రతిరోజు జామకాయ తీసుకోవడం వల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.అదేవిధంగా శరీరానికి కావాల్సిన పోషకాలు విటమిన్లు కూడా అందుతాయి. జామకాయతో పాటుగా జామకాయ రసం తాగడం వల్ల మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయని చెబుతున్నారు వైద్యులు. జామకాయ రసం శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచేందుకు ఉపయోగపడుతుందట. అలాగే జీర్ణ క్రియను మెరుగుపరిచి జీర్ణ సంబంధిత సమస్యలను తలెత్తకుండా చేస్తుందట. క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు. ఇవే కాకుండా జామకాయ రసం వల్ల ఇంకా ఇలాంటి ప్రయోజనాలు కలుగుతాయి అన్న విషయానికి వస్తే.. జామకాయ రసంలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఎంతగానో సహాయపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీంతో పాటు జలుబు, ఫ్లూ వంటి అంటు వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడటానికి కీలక పాత్ర పోషిస్తుందట. జామకాయ రసంలో ఫైబర్ ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి కూడా సహాయపడుతుందని చెబుతున్నారు. అలాగే జామకాయ రసంలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడానికి, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి బాగా సహాయపడుతుంది. దీంతో పాటు గుండెపోటును నియంత్రించేందుకు కూడా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పవచ్చు.అలాగే జామకాయ రసంలో తక్కువ కేలరీలు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది. దాంతో మీరు ఈజీగా బరువు తగ్గవచ్చు. జామకాయ రసంలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్ తో పోరాడడానికి క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి ఎంతో బాగా ఉపయోగపడతాయని చెబుతున్నారు. అలాగే అందానికి కూడా ఎంతో బాగా ఉపయోగపడుతుందట. జామకాయల సందర్భగా తీసుకుంటూ ఉండటం వల్ల ఇందులో ఉండే విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడానికి చర్మాన్ని యవ్వనంగా ఉంచడానికి సహాయపడుతుందని చెబుతున్నారు. జామకాయ రసం డయాబెటిస్ ఉన్నవారు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని

# కొవ్వు కరగాలంటే ఈ డ్రింక్స్ తాగాల్సిందే!



మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల మధ్య పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ ఊబకాయానికి గురవుతున్నారు. ఊబకాయం ఖచ్చితంగా మీ శరీర ఆకృతిని పాడు చేస్తుంది.అనేక వ్యాధులకు మూల సమస్య కూడా ఇదే. దీని కారణంగా మధుమేహం, కొలెస్ట్రాల్‌తో సహా అనేక తీవ్రమైన వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. గంటల తరబడి వర్కవుట్ చేసినా ఊబకాయాన్ని తేలిగ్గా తగ్గించుకోలేకపోతున్నారు. మీరు కూడా పెరుగుతున్న బరువు, ఊబకాయం బాధితులైతే ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ 5 పానీయాలు తాగడం ప్రారంభించండి. వాటి సహాయంతో పెరుగుతున్న బరువును నియంత్రించవచ్చు. ఊబకాయం నుండి బయటపడవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఉదయాన్నే ఖాళీ కడుపుతో టీకి బదులుగా ఈ 5 పానీయాలు తీసుకోవడం వల్ల మీ జీర్ణవ్యవస్థ బాగా ఉండటమే కాకుండా కొవ్వును కూడా తొలగిస్తుంది. బరువు తగ్గడం, బరువు పెరగడం నియంత్రిస్తుంది. గ్రీన్ టీ:గ్రీన్ టీ మీ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడమే కాదు.. ఇది ముఖంలో మెరుపును పెంచడంతో పాటు, ఫ్యాట్ కట్టర్‌గా కూడా పనిచేస్తుంది. ఇందులో ఉండే క్యాటెచిన్స్, యాంటీ ఆక్సిడెంట్లు జీవక్రియను పెంచి, కొవ్వును తగ్గించడంలో సహాయపడతాయి. గ్రీన్ టీలో చాలా తేలికపాటి కెఫిన్ ఉంటుంది. ఇది కెఫీన్ కోరికలను తగ్గిస్తుంది. లెమన్ వాటర్: స్థూలకాయంతో బాధపడేవారికి ఉదయాన్నే నిమ్మరసం నీరు కూడా చాలా మేలు చేస్తుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. నిమ్మకాయలో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే చర్మాన్ని మెరిసేలా చేస్తుంది.కొబ్బరి నీరు: ఉదయాన్నే ఖాళీ కడుపుతో టీకి బదులు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల కూడా చాలా మేలు జరుగుతుంది. ఇది మీ కడుపుని చల్లగా ఉంచుతుంది. ఇందులో ఉండే ఎలక్ట్రోలైట్స్ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతాయి. ఇది మీ బరువును తగ్గించడంలో చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది. కొబ్బరి నీళ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఇతర ద్రవాలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. ఇది వాపును తగ్గిస్తుంది. సెలెరీ నీరు: ఆహారానికి రుచిని జోడించే సెలెరీ ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుందని నిరూపించబడింది. ఖాళీ కడుపుతో క్రమం తప్పకుండా సెలెరీ నీటిని తాగడం వల్ల గ్యాస్, అజీర్ణం సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. ఇందులో ఉండే విటమిన్లు, మినరల్స్, ఇతర పోషకాలు బరువు తగ్గించడంలో సహాయపడతాయి. ఇది శరీరానికి ఆర్ద్రీకరణను అందిస్తుంది. మొత్తం జీర్ణ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో సెలెరీ వాటర్ తాగడం వల్ల మీ జీవక్రియ పెరుగుతుంది.

# అల్లం టీ చేసే మేలు తెలిస్తే తాగకుండా ఉండలేరు!



అల్లం శతాబ్దాలుగా ఔషధ గుణాలకు ప్రసిద్ధి చెందిన ఒక మూలిక. ఇది మన ఇళ్లలో లభించే పదార్థం. ఇది రుచికరమైనది మాత్రమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఆర్థరైటిస్ నుండి ఊబకాయం వరకు అల్లం టీ అనేక ఆరోగ్య సమస్యలకు సహజ నివారణగా ఉద్భవించింది. అల్లం టీ తాగడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి..? ఇంట్లోనే ఎలా తయారు చేసుకోవాలో తెలుసుకుందాం. అల్లం డైజెస్టివ్ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇది అజీర్ణం, వికారం, ఉబ్బరం వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.అల్లంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇది వాపు, నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఆర్థరైటిస్, కండరాల ఒత్తిడి, తలనొప్పి వంటి సమస్యల నుండి ఉపశమనం అందించడంలో కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.అల్లం రోగనిరోధక శక్తిని బలపరిచే అనేక యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. ఇది జలుబు, ఫ్లూ, ఇతర ఇన్ఫెక్షన్లతో పోరాడడంలో సహాయపడుతుంది.అల్లం టీ జీవక్రియను పెంచుతుంది. ఆకలిని తగ్గిస్తుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.అల్లం టీ రక్తపోటును నియంత్రించడంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ముందుగా అల్లంను కడిగి చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. తర్వాత పాన్‌లో నీరు వేడి చేసుకోవాలి. అల్లం తరిగిన తర్వాత ఆ నీటిలో వేసి 6-10 నిమిషాలు ఉంచాలి. దీని తరువాత గ్యాస్‌ను ఆపివేసి కాసేపు మూత పెట్టి ఉంచాలి. తర్వాత టీని ఫిల్టర్ చేసి కప్పులో పోసుకోవాలి. దానికి తేనె, నిమ్మరసం వేసి వేడిగా తాగాలి. మీరు ఖాళీ కడుపుతో లేదా భోజనం తర్వాత రోజుకు 1-2 కప్పుల అల్లం టీని త్రాగవచ్చు. ఇలా చేస్తే చాలా సమస్యలు మీ దరిచేరవు.

# వేప ఆకులు తింటే ఇన్ని లాభాలా..?



డయాబెటిస్ అనేది ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు బాధపడుతున్న ఒక వ్యాధి. ఈ వ్యాధిలో శరీరంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. మధుమేహాన్ని నియంత్రించడానికి అనేక రకాల చికిత్సలు, మందులు అందుబాటులో ఉన్నాయి. కానీ కొన్నిసార్లు అవి ఎటువంటి ఉపశమనం కలిగించవు. ఇటువంటి పరిస్థితిలో కొన్ని మొక్కల ఆకులు మధుమేహ వ్యాధిగ్రస్తులకు దివ్యౌషధంగా పనిచేస్తాయని మీకు తెలుసా.వేప ఆకులు: యాంటీ డయాబెటిక్ గుణాలు వేప ఆకులలో ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెరను తగ్గించడంలో, ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడంలో సహాయపడతాయి. వేప బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఇది మధుమేహాన్ని నియంత్రించడంలో ముఖ్యమైనది.తులసి ఆకులు: తులసి ఆకులలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో బ్లడ్ షుగర్ ను తగ్గించి ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచడంలో సహాయపడతాయి. తులసి ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ముఖ్యమైనది. మెంతి ఆకులు: మెథుసిన్ అనే మూలకం మెంతి ఆకులలో ఉంటుంది. ఇది మెంతికూరలో ఉండే కొన్ని పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో.. గుండె ఆరోగ్యానికి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడతాయి.జామున్ ఆకులు: రక్తంలో చక్కెరను తగ్గించడంలో, ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడంలో సహాయపడే అనేక యాంటీ-డయాబెటిక్ లక్షణాలు జామున్ ఆకులలో కనిపిస్తాయి. శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు జామూన్‌లో ఉన్నాయి. బిర్యానీ ఆకు: డయాబెటిక్ రోగులకు కర్రీ ఆకు (బిర్యానీ ఆకు) చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది. ఇందులో ఉండే మూలకాలు రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో, ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడంలో సహాయపడతాయి. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకం, ఆమ్లత్వం, అజీర్ణం వంటి సమస్యల నుండి ఉపశమనాన్ని అందించడంలో కూడా సహాయపడుతుంది.

# మేకపాలు ఎప్పుడైనా తాగారా?



పాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. అందుకే వైద్యులు ప్రతిరోజు పాలు తాగమని సూచిస్తూ ఉంటారు. టీ కాఫీలకు బదులుగా ఎక్కువగా పాలు తాగమని చెబుతూ ఉంటారు. అయితే పాలు అనగానే చాలామందికి ఆవు పాలు లేదా గేదె పాలు గుర్తుకు వస్తూ ఉంటాయి. చాలా వరకు ఆవు లేదా గేదెపాలనే ఎక్కువగా తాగి ఉంటారు. అయితే ఎప్పుడైనా మేక పాలు తాగారా. మేక పాలు మనలో చాలా తక్కువ మంది మాత్రమే తాగి ఉంటారు. మరి ముఖ్యంగా పల్లెటూరి ప్రాంతాల్లో ఉండే వారు మాత్రమే మేకపాలను తాగి ఉంటారు. మేక పాలు కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయట. మేక పాలలో పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి మనల్ని ఎన్నో అనారోగ్య సమస్యల నుంచి కాపాడుతాయట. మరి మేకపాల వల్ల ఇంకా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి అన్న విషయానికి వస్తే.. నిజానికి మేక పాలు తక్కువ ఖరీదైనవి. ఎందుకంటే ఆవులు గేదెలు లాగా మేకలు లీటర్లకు లీటర్లు పాలు ఇవ్వలేవు. కేవలం కొన్ని పాలను మాత్రమే ఇస్తాయి. అందుకే మార్కెట్లో కూడా వీటికి ధర ఎక్కువ. దీనిలోని విటమిన్లు, ఖనిజాలు, పోషకాల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది ఆవు పాల కంటే మేక పాలనే తాగడానికి ఇష్టపడుతున్నారు. అయితే కొంతమందికి ఈ పాలు నచ్చవు. ఎందుకంటే ఇవి చాలా చిక్కగా ఉంటాయి. కానీ ఈ పాలను తాగితే మీ ఆరోగ్యం బేషుగ్గా ఉంటుంది. సాధారణ పాలతో పోల్చుకుంటే మేకపాలు చాలా చిక్కగా ఉంటాయి. మేక పాలు ఆవు పాలతో సమానమైన కొవ్వును కలిగి ఉంటాయి. కానీ మేక పాలలోని ఫ్యాట్ గ్లోబుల్స్ ఆవు పాల కంటే చిన్నవి. అందుకే మేకపాలను జీర్ణించుకోవడం చాలా సులభం. మేక పాలు మీ కడుపులో పెరుగుగా మారుతాయి. అయితే ఈ పెరుగు ఆవు పాలతో తయారైన పెరుగు కంటే చాలా మృదువుగా ఉంటుంది. 10% పెరుగు ఉన్న ఆవు పాలతో పోలిస్తే, మేక పాలలో 2% పెరుగు మాత్రమే ఉంటుంది. ఇది మీ జీర్ణక్రియకు సహాయపడుతుంది. అదేవిధంగా మేక పాలలో రెండు బయోయాక్టివ్ పదార్థాలు కొవ్వు ఆమ్లాలు, ఒలిగోసాకరైడ్లు శోథ నిరోధక ప్రభావాన్ని కలిగి ఉంటాయి. ఈ పదార్థాలు శారీరక మంటను తగ్గించడానికి సహాయపడతాయి. అలాగే మీ రోగనిరోధక వ్యవస్థ పనితీరును పెంచడానికి సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మేక పాలలో ఆవు పాలు కంటే కప్పుకు 12 శాతం తక్కువ లాక్టోస్ ఉంటుంది. అలాగే ఇది పెరుగుగా మారినప్పుడు ఈ లాక్టోస్ మరింత తగ్గుతుంది. మితమైన లాక్టోస్ సున్నితత్వం ఉన్నవారికి ఆవు పాలు కంటే మేక పాలు పాల ఉత్పత్తులు మంచివి. ఇవి జీర్ణవ్యవస్థకు తక్కువ చికాకును కలిగిస్తాయని చెబుతున్నారు. అలాగే మేకపాలలో ఎక్కువగా ప్రీ బయోటిక్ కార్బోహైడ్రేట్లు ఉంటాయి. మేక పాలలో కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆవు పాలలో లభించే వాటి కంటే ఎక్కువ ఉంటాయి. మన శరీరం ఈ ఖనిజాలను మరింత సమర్థవంతంగా గ్రహించి మన ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే పోషక శోషణను మెరుగుపరుస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



# ప్రశాంత్ వర్మ సినిమాలో బాలయ్య

బాలకృష్ణ వారసుడు మోక్షజ్ఞ తేజ తెరంగేట్రం ఇదిగో అదిగో అంటూ గత కొంతకాలంగా వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. కానీ వారసుడి ఎంట్రీ మాత్రం జరగడం లేదు.అయితే ఈసారి మాత్రం ఎంట్రీ పక్కా అన్నట్లే సౌండ్ వినిపిస్తుంది. కాగా బాలయ్య తన వారసుడిని ఆడియన్స్ కి పవర్ ఫుల్ గా పరిచయం చేసే భాధ్యతని యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మకి అప్పజెప్పినట్లు చెబుతున్నారు. ఆల్రెడీ స్టోరీ కూడా ఫైనల్ అయ్యిందని, ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నట్లు సమాచారం.కాగా ఈ సినిమాలో కేవలం వారసుడు మాత్రమే కాదట, బాలయ్య కూడా కనిపించబోతున్నారట. స్క్రిప్ట్ లో హీరోతో పాటు ఒక ముఖ్యమైన కూడా ఉందట. ఆ పాత్రని బాలయ్యతో చేయించాలని దర్శకుడు ఫిక్స్ అయ్యారట. ఇక ఈ సినిమాని మైథలాజికల్ టచ్ తో సోషియో ఫాంటసీ నేపథ్యంతో తెరకెక్కించబోతున్నారట. కాగా ప్రశాంత్ వర్మ హనుమాన్ సినిమాతో.. ఒక కొత్త సూపర్ సినిమాటిక్ యూనివర్స్ ని ఓపెన్ చేసిన విషయం అందరికి తెలిసిందే. మరి ఇప్పుడు నందమూరి హీరోలతో చేయబోయే సినిమాని కూడా ఆ యూనివర్స్ లోనే తెరకెక్కిస్తున్నారా..? లేదా..? అని తెలియాల్సి ఉంది. ఈ ప్రెస్టీజియస్ సినిమాని సుధాకర్ చెరుకూరి నిర్మించే అవకాశం ఉందని సమాచారం. ఇక హీరోయిన్ గా అతిలోకసుందరి శ్రీదేవి రెండో కూతురు ఖుషి కపూర్ ని వెండితెరకి పరిచయం చేయడానికి సిద్ధం అవుతున్నారట. కాగా హనుమాన్ సినిమాతో ప్రశాంత్ వర్మ పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ని అందుకున్న విషయం తెలిసిందే.

# ఇప్పటికీ ఆమే నాకు స్ఫూర్తి!

'క్రూ'తో ఇటీవలే ప్రేక్షకులను పలకరించిన అందాల తార కృతి సనన్.. త్వరలో 'దో పత్తీ'తో తెరపైకి రావడానికి ముస్తాబవుతోంది. మిస్టరీ థ్రిల్లర్గా రూపొందుతున్న ఈ చిత్రంలో సీనియర్ కథానాయిక కాజోల్తో కలిసి నటించనుంది కృతి. ఈ సినిమాతోనే ఆమె నిర్మాతగానూ మారడం మరో విశేషం. ఈ సందర్భంగా కాజోల్తో కలిసి నటించిన 'దిల్వాలే' సినిమా రోజుల్ని గుర్తు చేసుకుంటూ కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది కృతి. "దిల్వాలే' షూటింగ్ రోజులు నాకింకా గుర్తున్నాయి. ఇది నా రెండో చిత్రం. అప్పుడు నాకు సినిమాలపై అంతగా అవగాహన లేదు. సెట్లో ఎలా మాట్లాడాలో కూడా తెలియదు. ఈ చిత్రంలో మేమిద్దరం అక్కాచెల్లెళ్లుగా కనిపించాము. అప్పటికే కాజోల్ అగ్రకథానాయికగా చిత్రపరిశ్రమలో రాణిస్తోంది. ఆ సమయంలో నేను ఆమెతో కలిసి పనిచేయడం గర్వంగా భావించాను. తన నుంచి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాను. మళ్లీ తొమ్మిదేళ్ల తరవాత ఆమెతో నటించడం చాలా ఉత్సాహంగా ఉంది. ఇప్పటికీ కాజోల్ సినీప్రయాణాన్ని, నటననీ స్ఫూర్తిగానే తీసుకుంటాను. గడిచే ప్రతి సంవత్సరానికి మరింత మెరుగ్గా ఉత్సాహంగా కనిపిస్తుందామె" అని చెప్పుకొచ్చింది కృతి..





# ఓటీటీలోకి 'కమిటీ కుర్రోళ్ళు'

టాలీవుడ్ యువ నటులు సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, ఈశ్వర్ రాచిరాజు, త్రినాథ్ వర్మ, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రధారులుగా వచ్చిన చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. ఈ సినిమాకు యదు వంశీ దర్శకత్వం వహించగా.. నిహారిక కొణిదెల సమర్పణలో%ొ% పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక నిర్మించారు. చిన్న సినిమాగా వచ్చిన ఈ చిత్రం ఆగస్టు 9న రిలీజై మంచి విజయం సాధించింది. ఇక ఇన్ని రోజులు థియేటర్లలో సందడి చేసిన ఈ సినిమా ఓటీటీ అప్డేట్ను పంచుకుంది. ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక ఈటీవీ విన్?లో ఈ సినిమా త్వరలో స్ట్రీమింగ్ కానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. గోదావరి జిల్లాల్లో పురుషోత్తంపల్లి అనే గ్రామంలో జరిగే భరింకాళమ్మతల్లి జాతరకు దానిలో భాగంగా చేసే బలి చేటకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. అయితే ఈ జాతర జరిగే క్రమంలో ఆ ఊరిలో సర్పంచ్ ఎన్నికలు వస్తాయి. దీంతో ఈ ఎన్నికల్లో సర్పంచ్గా పోటి చేసేందుకు ఊరి కుర్రాళ్లలో ఒకడైన శివ (సందీప్ సరోజ్) ముందుకొస్తాడు. అయితే శివ ఎన్నికలలో నిలబడిన అనంతరం ఏం జరిగింది. సర్పంచ్ ఎన్నికల్లో ఎవరు గెలిచారు? భరింకాళమ్మతల్లి జాతరకు శివకు సంబంధం ఏంటి అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.



# హీరోయిన్ సంచలన వ్యాఖ్యలు!

మలయాళ చిత్ర పరిశ్రమలో నటీమణులు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితుల గురించి 'జస్టిస్ హేమ కమిటీ' ఓ నివేదిక సిద్ధం చేసిన విషయం తెలిసిందే. హేమ కమిటీ రూపొందించిన రిపోర్టులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇండస్ట్రీకి చెందిన కొందరు ప్రముఖులు.. నటీమణులను ఓ ఆటబొమ్మలా చూస్తారని పేర్కొంది. హేమ కమిటీ రిపోర్ట్ అనంతరం చాలా మంది నటీమణులు తమపై జరిగిన లైంగిక వేధింపుల గురించి మాట్లాడటం మొదలుపెట్టారు. ప్రస్తుతం భారతీయ సినిమా మొత్తం దీని గురించే మాట్లాడుకుంటుంది. హేమ కమిటీ నివేదిక తీవ్ర దుమారం కొనసాగుతున్న వేళ ప్రముఖ నటుడు, మెగాస్టార్ మోహన్లాల్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ (అమ్మ) అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఆయనతో పాటు 17 మంది సభ్యులు రాజీనామా చేశారు. ఈ మూకుమ్మడి రాజీనామాల నిర్ణయంపై హీరోయిన్ పార్వతి స్పందించారు. ఈ విషయాన్ని మీడియాకు వివరించే స్థితిలో ఉన్న మోహన్లాల్ వైదొలగడం ఎంత పిరికితనం అని విమర్శించారు. అమ్మ అధ్యక్ష పదవికి రాజీనామా చేయడం పిరికిపంద చర్య అని పేర్కొన్నారు. ఓ ఇంటర్వ్యూలో పార్వతి మాట్లాడుతూ%ొ% 'ఈ వార్త వినగానే నేను ముందుగా షాక్ అయ్యా. ఇది ఎంత పిరికితనం. విషయాన్ని మీడియాకు వివరించే స్థితిలో ఉన్న వాళ్లు తమ బాధ్యతల నుంచి వైదొలగడం పిరికితనమే. రాజీనామా చేయకుండా ప్రభుత్వంతో కలిసి పని చేస్తే అద్భుతంగా ఉండేది. నేను గతంలో అమ్మలో భాగమే. వారు ఎలా పని చేస్తారో నేను చూశాను. నేను అసోసియేషన్కు రాజీనామా చేయడానికి ఒక కారణం ఉంది.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918